

గమ్యమే కాదు గమనమూ ఘనకీర్తియై నిలిచే..
సత్యపథమే కాదు వారి పదము పట్టి
జనజీవితములు తరియించే..
ధరలోన ధర్మమును దర్శింప చేయంగ
శ్రీసాయి రూపమును సర్వులకు చూపించే..
మహిత నీడల వెనుక మమతనే కురిపించి
ఆశ్రితులందరిని బ్రోచి, అనుక్షణము గాచే..
అవతారపురుషుడే గాని, శ్రీసాయి బిడ్డడై
గగనసీమల ఆనందచంద్రుడై వెలుగునే వర్షించే..

..గురుకృప..



# మహోన్నత ధర్మం

# గురుకృప

శ్రీరామనవమి సంచిక

gurukrupa.info | +91 83672 00045



## సద్గురు సన్నిధిలో మనం పొందే నిశ్చలత్వాన్ని అచంచలంగా నిలుపుకోవడం ఎలా?

**భక్తుడు :** ఇక్కడున్నంతసేపు బాగానే ఉంటుంది సార్, ఎన్నో ఆలోచనలు... ఈ రోజు నుంచి కరెక్ట్ అయిన మార్గంలో నడుద్దాం అని ఇక్కడ ఉన్నంతవరకు అనిపిస్తుంది. ముఖ్యంగా మీ సన్నిధిలో అనిపిస్తుంది. అటు పోగానే కథ మళ్ళీ స్టార్ట్ అవుతుంది. మీ ఎదురుగా ఉన్నంత కుదిరికగా ఉండదు. మళ్ళీ అటు వెళ్ళగానే ప్రక్కన పడిపోతూ ఉంటాయి. అభిప్రాయం కానివ్వండి. పట్టుదల కానివ్వండి... ఇక్కడ కూర్చున్నంతసేపూ చాలా పట్టుదలగా ఉంటుంది. అటు వెళ్ళిపోగానే మనసు కరెక్ట్‌గా ఉండటం లేదు.

**గురువు :** కాబట్టి సాధ్యమైనంతవరకు ఫ్రీక్వెంట్గా శిరిడీకి రావడం, కూర్చోవడం చేసుకొంటుండండి. చేస్తుంటే నెమ్మదిగా ఇది అలవాటవుతుంది. కొద్దిగా చపలత్వం తగ్గుతుంది అంటాను. ఎవ్వరికైనా అదే. ఎందుకు రావాలి అనేది కూడా వ్రాసుంది, 'సాయిభక్తి సాధన రహస్యం'లో.

### ఎందుకు శిరిడీకి రావాలి?

దీనికోసంగానే రావాలి. శిరిడీలో ఉన్నంత కాలమూ మనసు బాగుంటుంది. మళ్ళా పోగానే మళ్ళీ చపలమవుతుంది. మళ్ళా పోయేకొద్దీ పోయేకొద్దీ ఇట్లా చపలం లేకుండా, అచంచలంగా ఉండేటువంటి అలవాటుని పెంచుతుంది మనసుకి. పోయేకొద్దీ అది వీకెన్ అయ్యి, ఇది బలపడుతుంది.

అట్లా కాకుండాగానీ ఉంటే, అది ఎక్కువ అలవాటవుతుంది.ఆ మధ్యలో రాలేనటువంటి మనకుండే ప్రాపంచికమైన బంధాలవల్ల, బాధ్యతలవల్ల, మనం రాలేనటువంటి...నిజంగా రాలేనటువంటి, honestగా రాలేనటువంటి సందర్భాలలో, మనం బాబా స్మరణలో ఉంటూ, బాబాకు దగ్గర చేసేటువంటి మార్గం మాత్రమే **సత్సంగం.**



**భక్తుడు :** ఇక్కడ ఉన్నంతవరకూ చాలా భావాలుంటాయి సార్, ఎన్నో ఉంటాయి. అటు వెళ్ళగానే ఒక్కటి ఉండదు మళ్ళీ.

**గురువు :** అందుకనే దానికి పరిష్కారం అదే. నాలుగేళ్ళ నుంచి మీకు చెప్తున్నది కూడా అదే. మీరు అదే చేయడం లేదు.ఈ చేయకపోవడానికి వంద రీజన్స్ కనిపిస్తాయి మనకు. సాకులు వెతుక్కోవడం మొదలు పెట్టుకున్నదంటే మనసుకు మించిన ఇది లేదు. ఇక దానికి అడ్డు లేదు. సాకులు వెతుక్కోవడం మొదలుపెడితే మాత్రం...' సాయిభక్తి సాధన రహస్యం'లో వ్రాసినట్టుగా, వాడు వెతుక్కుంటాడు.

**భక్తుడు :** ఎట్లాగైతే మీరు, మమ్మల్ని తీర్చిదిద్దడానికి ఇలా బాగుంటుందని అనుకొంటున్నారో... అది మీవల్ల కావాల్సిందేగానీ నా బోటివాళ్ళ వల్ల మాత్రం కాదు. నేను చేయలేను. రెండు దెబ్బలు కొట్టైనా సరే, మీరు చేయాల్సిందే తప్ప, నేనుగా మాత్రం చెయ్యలేను. ఏదో మొత్తం మీద ఒక అడ్డం అనేది. అది మళ్ళీ మళ్ళీ రాకుండా మీరు చేస్తే తప్ప నా ప్రయత్నంతో ఏమీ జరగదు. చేయలేను నేను. మీరన్నట్టు ఏదో సాకులు వెతుక్కుంటూ కూర్చుంటాను.ఎప్పుడూ లేనిది ఈ మధ్యకాలంలో అయితే కొంచెం ప్రయాణం చేయలేనేమో అనే ఒక....

**గురువు :** మొట్టమొదట ఇట్లాగే స్టార్ట్ అవుతాయి. ముందు వెతుక్కుంటాం.

**భక్తుడు :** ఇది వరకు లేదు సార్, ఈ మధ్యకాలంలో బాగా మొదలయ్యింది.

**గురువు :** అదే చెప్తున్నాను, ముందు వెతుక్కుంటాం. వెతుక్కొని తీసుకొచ్చి మన మనసులో పెట్టి సాక్కుంటాం. అట్లా సాక్కుంటుండేవే సాకులంటే.

(డా॥సాయివరప్రసాదరావుగారు - గురువుగారితో సంభాషణ)

– సాయిపథం..



**ఆదేశాన్ని అనుసరించడానికే గాని, ఆ సర్వాంతర్యామిని ఆజ్ఞాపించడానికి మాత్రం కాదు.** తామనుకొన్న పని కానపుడు చుట్టుప్రక్కలవారు ఏమనుకుంటున్నారని ఆ బ్రహ్మర్షులు క్రిందకు చూడరు. ఇంతకూ ఆయన సంకల్పం ఏమై ఉంటుంది అని వారు పైకి చూస్తారు. తామన్నది జరుగలేదే అని అవమానాన్ని ఫీల్ కారు. ఆయన లీల ఏమిటా అని అవగాహన చేసుకోవడానికై యత్నిస్తారు. పరువులు-ప్రతిష్ఠలు ఇవి అన్నీ సామాన్య మానవులకు సంబంధించినవి. **ఈశ్వరేచ్ఛకు అనుగుణంగా సాగిపోవాలన్నదే బ్రహ్మర్షుల అభిమతం.** వారు కోరుకునేది అదే. వారు మనకు నచ్చచెప్పేది అదే! ఏమంటారు? “అనటానికి ఇంకా ఏమైనా మిగిలి ఉంటే కదా! నా అనుమానం నిశ్శేషంగా నివృత్తయింది. అలా నివృత్తి చేయగల్గడమే మీలోని విశేషం” అన్నారా పెద్దాయన. “ఊహూ! **నాలోని విశేషంకాదు. నానుండి వ్యక్తమవుతున్న విశేషం”** అన్నారు స్వామి. “ఆ! ఆ! అమ్మో! మీరేమాత్రం పట్టాలు తప్పనివ్వరుగా!” అంటూ ఆ పెద్దాయన బండికి వేళయిందని సెలవు పుచ్చుకున్నారు. **– మాస్టర్ ఇ.కె. & ఎం.కె**

## “సేవ”

“ఒకసారి రమణమహర్షి ఆశ్రమంలో ఒక చిత్రం జరిగింది. ఆయన సోఫాలో విశ్రాంతి తీసుకుంటున్నారు. భక్తులు ఆయన పాదాలు వత్తుతున్నారు. వచ్చిపోయే భక్తులకు మహర్షి పాదాలకు కాసేపయినా సేవ చేసుకోవాలని తపన. ఆ సేవ చేసుకుంటే పాపం పోతుంది. పుణ్యం వస్తుంది. మానవ జీవితానికి పరమావధి ఏదో దానికదిగా నడిచి వస్తుంది అని వారి విశ్వాసం. పాదసేవ జరుగుతూ ఉండగా మధ్యలో మహర్షి చుట్టూ ఉన్నవారిని చూస్తూ, ‘కాసేపు మీరలా ఉండండ్రా’ అన్నారు. వారంతా ఒక్కసారిగా ఆశ్చర్యపడుతూ అలా కొంత దూరంగా కూర్చుని ఉన్నారు. ఇంతలో మహర్షి ఒక్క ఉదుటున ముందుకు వంగి తమ కాళ్ళను తామే నొక్కుకోవడం ప్రారంభించారు. భక్తకోటికి మరింత ఆశ్చర్యం వేసింది. వారి స్థితిని గమనించిన మహర్షి ఇలా అన్నారు. **‘పుణ్యమంతా మీకేనా నాకూ రావద్దా?’** అని. ఈ దేహం నేను కాదు అన్న స్ఫురణ వ్యక్తం చేస్తున్నారు. మన భావాలు ఎలా ఉన్నాయో చూపుతున్నారు. ఆ పాదసేవ వల్ల మన పాపాలు పోవడం, పుణ్యం రావడం.. ఇది సేవ ఎలా అవుతుంది. మనం ఆశించి చేసేది సేవ అవుతుందా? మరి మన ఇంట్లో పనిమనిషి మనకు సేవ చేస్తుంది అన్న భావం ఉందా మనకు? మనం చేసే సేవకు మనం ఆశిస్తున్నంత, మన పనిమనిషికి ఇస్తామా? ఆలోచించి అవలోకిద్దాం. **– సంకలనం : ‘గురుకృప’**



సంపుటి : 28
సంచిక : 2

జన్మదిన సంచిక
6 ఏప్రిల్ 2025



# గురుకృప






## సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ ‘సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!’
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది. – శ్రీబాబూజీ

### లోపలి పేజీలలో



పథగామి – మాస్టర్ ఇ.కె. & ఎం.కె. 4
బాబాకు మనమిచ్చే నిజమైన దక్షిణ... – శ్రీబాబూజీ 13
అసంతృప్తి నుండి అసలు తృప్తికి – స్వామిలేఖలు – శాంతిరేఖలు 16
18 సంయమనం – గురుకృప
23 గురుకృపాలహరి – గురుకృప
28 వసిష్ఠుని ముహూర్తం – మాస్టర్ ఇ.కె. & ఎం.కె.

నిర్వహణ : గురూజీ ఆశీస్సులతో – గురుబంధువులు

**GURUKRUPA**

Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



# పథగామి

## ధర్మతేజం దమిస్తుంది

మీ దగ్గరకు వచ్చిన వాళ్లే పూర్తిగా కొనసాగకుండా మధ్యలో కొందరు ఎందుకు దూరమవుతున్నారు? అలా నిలబడలేని లక్షణం ఉన్న వాళ్లని అసలు మీరెందుకు రానిస్తున్నారు? కొన్నాళ్లు ఇక్కడుండి పనిచేసి, మీరే లోకంగా మీ చుట్టూ తిరిగినవారు. నాకు ఏమిటో అంతా అయోమయంగా ఉంది. మీరంటే నా మనస్సు పరవశించిపోతోంది. మీ చుట్టూ ఇలాంటి సన్నివేశాలను అది ఊహించలేకపోతోంది. ఊహించలేని ఆ మనస్సు ఇలాంటివన్నీ జరుగుతుంటే చూసి తట్టుకోగలదా? అసలు ఈ సన్నివేశాలు ఇలా జరగడంలో మర్మమేమిటో నాకు చెప్పండి. మీరుగా చెబితే నా మనస్సు కాస్త కుదుట పడుతుందేమో! అలా అడుగుతూ బాధా, ఆవేశంతో ఊగిపోతున్నాడొక యువకుడు. ప్రశాంతవదనులై సూటిగా చూస్తూ స్వామి ఇలా అన్నారు "మీరడిగిన ఈ సన్నివేశాల కథలో అనేకమైన సూక్ష్మాంశాలు ఇమిడి ఉన్నాయి. మీరడిగారు కాబట్టి చెబుతున్నాను. సావధానచిత్తులై వినండి. ఇలా మధ్యలో వెళ్లి పోవడానికి ప్రధాన కారణాలలో ఒకటి **ఆంధ్రత్వం. 'ఆంధ్రులు ఆరంభశూరులు'** అన్న పేరు ఉన్నది కదా! అలా అనడంలో అర్థం ఏమిటి? వీళ్లల్లో ఎక్కువమంది ఆరంభించకుండా ఉండలేరు. ఆరంభించింది కొనసాగించలేరు అని. ఏదో ఒక ఆవేశంలో ప్రారంభించేస్తారు. పని ప్రారంభించడానికి ఆవేశం సరిపోతుందిగాని, పనిని కొనసాగించటానికి ఆవేశం ఒక్కటే చాలదు. అందుకు పరిపూర్ణమైన మానసిక సంసిద్ధత కావాలి. చక్కని క్రమశిక్షణ కావాలి. వినయ విధేయతలు కావాలి. నిరంతర కృషి కావాలి. అన్నింటినీ మించి త్యాగశీలం ఉండాలి. ఇన్ని అర్హతలు ఉంటే గాని ఒక పనిని కొనసాగించగలిగిన స్థితి ఏర్పడదు. ఆవేశంతో ప్రారంభించిన వాడు ఈ లక్షణాలన్నీ అవసరమయ్యేసరికి క్రమంగా జంకుతాడు. ఈ లక్షణాలను అభ్యాసం చేసుకోవలసిందిపోయి, ఇన్ని లక్షణాలు ఇక్కడ అవసరమైతే ఇంక మనమేమి చేయగలం? కనుక ఏదో ఒక వంకన ఇక్కడి నుండి తప్పుకుందామని చూస్తారు. వాడు మంచివాడయితే తనకు ఖాళీ లేదనో, వీలు కావడం లేదనో, వేరే పనులు ఏవో తగిలాయనో, లేదా ఉన్న పనులలోనే ఒత్తిడి పెరిగిందనో చెప్పి అక్కడ నుండి తప్పుకుంటాడు. వాడు కుసంస్కారైతే తన మీద పెట్టుకోకుండా, ఆ పెట్టే వంకలేవో ఆ ఉద్యమం మీద పెడతాడు. అక్కడ పద్ధతి లేదనో, ప్రవర్తన సరిలేదనో, సేవాభావం కొరవడిందనో, నైతిక విలువలు లేవనో, తానాశించినట్లుగా అక్కడ జరగడం లేదనే





అందించాడు. రామాయణగాథ చూద్దామా.... వాల్మీకి మహర్షి వర్ణించి చెప్పాడు. ఇక వసిష్ఠుడు చేసింది రాముని పట్టాభిషేకానికి ముహూర్తం పెట్టడం. అది ఎలాగూ అప్పుడు జరగనేలేదు. పట్టాభిషేకం మాట అలా ఉంచి, అదే ముహూర్తానికి అరణ్యాలు పట్టాడు. ఇక అతని బ్రహ్మర్షిత్వం నిరూపణమైనది ఎక్కడ ? ఒక్క విశ్వామిత్రుణ్ణి సైన్యంతో సహా బ్రహ్మదండంతో నిరోధించగల్గినపుడు మాత్రం నిరూపణ అయింది. అంతకంటే ఇంకేవీ కనబడటం లేదు". ఇంతేనా? ఇంకేమైనా ఉందంటారా? అన్నట్లు ప్రశ్నార్థకంగా చూస్తున్నారా పెద్దాయన.

చిరునవ్వు నవ్వుతూ స్వామి ఇలా అన్నారు "విశ్వామిత్రుణ్ణి నిరోధించినపుడే కాదు, ఆ పైన ఆయనపై విరోధించి తపస్సుచేసి ఉద్దండుడై నిలిచిన విశ్వామిత్రుణ్ణి బ్రహ్మర్షిగా గౌరవించి ప్రస్తుతించిన వేళ వసిష్ఠుని బ్రహ్మర్షిత్వం మరింత వ్యక్తమైంది. అంతటితో ఆగక రామలక్ష్మణులను అతనితో పంపమని దశరథుని ఆజ్ఞాపించినవేళ వసిష్ఠుని విశిష్టత ఏమిటో మనకింకా బోధపడుతుంది. అంతకుముందు ఘట్టమైన పుత్రకామేష్టిలో ఋష్యశృంగునికి పెద్ద పీట వేయడం వసిష్ఠుని విశాల హృదయానికి 'నిదర్శనం'. **పనిని చేయగలగడం ఎంత విశేషమో, ఆ పనిని చేయగలిగినవాడు సమర్థులైన తన తోటి వారికి ఆ పనిని పంచి పెట్టగలగటం మరింత విశేషం.** వసిష్ఠుని బ్రహ్మర్షిత్వానికి ఇది ఒక నిదర్శనం. ఇక పట్టాభిషేక ముహూర్తం సంగతి. ఇది ఇలా జరుగుతుంది, అన్న అంశం సర్వాంతర్యామియైన భగవంతుడు తెలియనిస్తేనే ఋషులకైనా తెలిసేది. తెలియటం లోకానికి అవసరం అన్నప్పుడు మాత్రమే ఆయన తెలియనిస్తాడు. అవసరం లేదు అన్నప్పుడు తెలియనివ్వడు. భగవద్గీతలో **"మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ"** అన్న వాక్యానికి అర్థమిదే. **'నీకు తట్టడం అన్నా నేనే, నీకు తట్టక పోవడమన్నా నేనే'** అని అంటున్నాడాయన. ఏమంటారు? మనం టి.వి పెడతాం. కరెంటు ఉన్నది. టి.వి. కండిషన్లో వుంది. అవతల నుండి ప్రోగ్రాం మాత్రం ట్రాన్స్మిట్ కావడంలేదు. అపుడు మీకేం కనబడుతుంది. ఏమీ కనబడదు. అదే 'ప్రోగ్రాం' 'ట్రాన్స్మిట్' అవుతోంది అనుకోండి! అప్పుడు మీకంతా కనబడుతుంది. ఋషుల శరీరాలు అలా కండిషన్లో ఉన్న టి.వి. సెట్లలాంటివి. సర్వాంతర్యామి ట్రాన్స్మిట్ చేయదల్చుకుంటే వారి ద్వారా అది లోకానికందుతుంది. లేదూ! అందే ప్రసక్తి లేదు. ఈ సత్యాన్నే ధర్మరాజుకి వివరించి చెబుతూ, భీష్ముడు భాగవతంలో అంటాడు. 'అడగి మెలుగుచుందు రంధులగుచు' అని, ఋషులు, మహనీయులు అయిన వారు సైతం సర్వాంతర్యామి యొక్క సంకల్పానికి అలా అణగి మణిగి ఒదిగి పని చేయవలసిందే. కనుక సర్వాంతర్యామి అందించదలుచుకుంటే అందిపుచ్చుకోవడానికి పనికి వచ్చేది బ్రహ్మర్షిత్వం. **బ్రహ్మర్షిత్వం ఉన్నది సర్వాంతర్యామి**



కావించుచో అట్టి స్థితికి అమృతమని పేరు. మృతముగాక అమృతము నొసగునది ముక్కంటి. మోక్షమనగా విడివడుట. తగులుకొన్నవాడు తగులుబాటు నుండి తప్పించు కొనుటయే మోక్షము. ఊర్వారుకమనగా దోసకాయ. దోసకాయ పండినచో ఏ శ్రమా లేకుండా అనాయాసముగా తొడిమ నుండి తొలగి తీగ ప్రక్కనే పడియుండును. తొడిమకు, పండుకు యున్న ఎడమ సైతం తెలియదు. గాలి బలముగా వీచి, తీగలు కదలాడినప్పుడు మాత్రమే కన్నులకు తెలియును. ఇట్టి సులభ మోక్షము – ఊర్వారుక మోక్షము – కావలెననియే వేదమందలి ప్రార్థన. ఇట్టి ఊర్వారుక మోక్షమును పొందిన జ్ఞానులు అన్ని కాలాల్లో, అన్ని ప్రాంతాల్లో విలసిల్లారు. వారి యొక్క సన్నిధి ఈ జగత్తుకు పూర్ణాశీస్సు. వేలాదిజనులు ఆ మహాపురుషుల సాన్నిధ్యంతో వారికి తెలియకుండానే ఎంతో లబ్ధిని పొందుతారు. అట్టి సత్యద్రష్టలైన మహాత్ములలో విభేదాలు, అభిప్రాయ భేదాలు ఉండవు. మానవ అవగాహనకు అందని అత్యంత శాంతిని వారు ప్రసరిస్తారు. ఈ పరిమితమైన ఉనికి అనే సంకెళ్ళ నుండి విడివడి అపరిమితమైన ఆనందానికి ఆలవాలమైన భగవంతుని చేరుకోవడానికి అట్టి మహాత్ములను శరణు పొందడం మానవ జీవన విధి" అంటారు పరమాచార్యస్వామి.

భగవంతుడే యజమాని అని తెలుసుకోలేక నిత్యమూ ఎదురయ్యే ప్రతీ సంఘటననూ సమస్యగానే భావించే సగటు మనిషికి, జీవితమనే వృక్షానికి కాయవలసిన ఫలమేమిటో తెలియచెప్తూ, భవసాగరాన్ని మహాత్ముల చరణాలను శరణంటూ భవ్యసాగరంగా మార్చుకోవచ్చని ఎంతో విశదంగా తెలియచెప్పారు స్వామి. మహాపురుషుల ఆశ్రయం లభించడం దుర్లభం. ఆశ్రయించిన జీవులు తరించారని చారిత్రక ప్రబోధం... ఇక ఆలస్యమెందుకు గురుచరణతీర్థ సేవనం చేసి మనమూ తరిద్దాం... తరతరాలకు చక్కని బాటను చూపి తరింపచేద్దాం. **సద్గురు చరణం శరణం....** **– గురుకృప**

## వసిష్ఠుని ముహూర్తం

"దూరప్రాంతం నుండి వచ్చిన ఓ పెద్దాయన,నాకొక అనుమానం, మీరు నివృత్తి చేయాలి దానిని" అన్నారు. వారు మంచి జిజ్ఞాసువులు.

"ఏమిటో చెప్పండి" అన్నారు స్వామి.

"రామాయణంలో ఇంతకూ వసిష్ఠుడు చేసింది ఏమిటీ అంటూ, పుత్రకామేష్టి చూద్దామా, ఋష్యశృంగుని పిలిపించి చేయించాడు. అస్త్ర విద్యలందామా రాముణ్ణి కోరి తీసుకొని వెళ్లి విశ్వామిత్రునికి





ప్రచారం మొదలు పెట్టి అక్కడ నుండి తప్పుకుంటాడు. ఇంతకీ ప్రధాన కారణం శూరత్వం. ఆ అంశాన్ని సూటిగా ఒప్పుకోవడానికి వాడికి దమ్ముండదు. నేను ఈ పనిని కొనిసాగించలేకపోతున్నాను అని ఒప్పుకోవాలి అంటే దానికి ధైర్యముండాలి. అలా ఒప్పుకోగలిగిన వాడు తనను తాను పరిశీలించుకుంటాడు. క్రమంగా సంస్కరించుకుంటాడు. ఒక మంచి కార్యకర్తగా రూపొందగలుగుతాడు. నేటి సమాజంలో ఆత్మపరిశీలన తక్కువ. మనిషి తనను తాను పరిశీలించుకోవడం కన్నా, తనను తాను సమర్థించుకోవడానికే ప్రయత్నం చేస్తున్నాడు.

**రెండవ అంశం :** రమణ మహర్షి ఒక మాట చెప్పారు "ఈ ఆశ్రమంలోనికి ప్రవేశిస్తూ ప్రతివాడూ ఇక్కడి వాతావరణం బాగుంది. నేను ఇక్కడి నియమాలకు బద్ధుడనై ఉండాలి. ఉంటే బాగుపడతాను. కనుక ఇక్కడ ఉన్నన్ని రోజులూ విధేయుడనై ఉంటాను" అనుకుంటూ ప్రవేశిస్తాడు. మూడు నాలుగు రోజులు గడుస్తాయో లేదో అతని పద్ధతి మారిపోతుంది. ఆశ్రమ నియమాల ప్రకారం తాను నడుచుకోవాలనుకున్నవాడు కాస్తా, ఈ ఆశ్రమంలో ఉన్నవాళ్లందరు మనం చెప్పినట్లుగా వింటే బాగుండును అనుకుంటాడు. కొద్దిరోజుల్లోనే అతడిలో అంత మార్పు వస్తూ ఉన్నది. ఇది చిత్రం. ప్రతి ఒక్కడికీ అనిపించినట్లల్లా ఆశ్రమాన్ని నడపడం ఎలా సాధ్యమౌతుంది. ఆ సాధ్యాసాధ్యాలతనికి పట్టవు. తనకనిపించిన ప్రకారం ఆశ్రమం నడపటం లేదు కాబట్టి ఆశ్రమంలో పద్ధతులు బాగా లేవు. ఏర్పాట్లు బాగాలేవు అంటూ ఏవేవో నిందలు వేయడం ప్రారంభిస్తాడతను. రమణ మహర్షి చెప్పిన ఈ మాటలు అక్షరసత్యాలు. చిత్రమైన ఈ మార్పు మనుషులలో రావడం కూడా, వారిలో కొందరు బయటకువెళ్లి పోవడానికి దోహదం చేస్తున్నది. ఆ వెళ్లిన వాళ్లు ఊరుకోరు కదా! కొంతకాలంపాటు అలా నిలదీస్తూనే ఉంటారు. కనబడ్డ ప్రతివాడికి పనిగట్టుకొని చెబుతూనే ఉంటారు. ఈ సందర్భంలో కూడా కావలసింది ఆత్మపరిశీలనే. **"మనం ఏమనుకుంటూ వెళ్లాం అక్కడికి? ఏమనుకుంటూ వచ్చేశాం అక్కడి నుండి? ఎందుకని అక్కడ ఇమడ లేకపోయాం? మనలో ఇంతలో ఇంత మార్పు ఎలా వచ్చిందీ? ఇలా కూడని మార్పులకు మనం లోనైపోతూ ఉంటే, ఇక్కడ కాకపోతే ఇంకెక్కడైనా మనం ఎంతవరకు మనగలం? ఇలాంటి ఆత్మపరిశీలన మనిషి చేసుకోవాలి. చేసుకుంటే తను బాగుపడతాడు. చేసుకోకపోతే తాత్కాలికంగా ఎదుటివాళ్లను ఇబ్బంది పెడతాడు".**

**(బాలా భాటే వృత్తాంతం)**



**మూడవ అంశం (సద్గురు సన్నిధిలో సాధన – దాని తత్త్వశోధన) :** ఒక గురువుకు శిష్యులు దగ్గరవుతారు. గురువు వారికి శిక్షణనివ్వడం ప్రారంభిస్తాడు. ప్రారంభించిన తొలినాళ్లలో సన్నివేశాలన్నీ అనుభూతిప్రదంగా బాగానే ఉంటాయి. కొన్నాళ్లయేటప్పటికి వాళ్లలోని పూర్వ సంస్కారాలు కదలడం మొదలుపెడతాయి.ఆ పూర్వసంస్కారాలలో మంచి సంస్కారాలు ఉన్న వాళ్లు అనుభూతిలో మరింత గాఢతను పొందుతూ సమాజానికి పనికివచ్చే కార్యకర్తలుగా రూపుదిద్దుకోవడం మొదలుపెడతారు. పూర్వసంస్కారాల్లో కూడని సంస్కారాలు ఉన్నవాళ్లు కొంతకాలంపాటు మానసికంగా వికృత స్థితులను అనుభవిస్తారు. ఎన్ని జన్మల నుండో నిక్షిప్తమై ఉన్న రాగద్వేషాలు, ఈర్ష్యాసూయలు, మదమాత్సర్యాలు మొదలైన కుసంస్కారాలన్నీ ఇప్పుడు ఒక్కసారిగా పెల్లుబికి పైకి వస్తాయి. వీటిని తట్టుకోగలిగిన వారు ఎవరు? కుటుంబసభ్యులా? సమాజమా? వారినందరినీ ఈ కుసంస్కారాల బారినుండి రక్షించడానికై ఆ పెల్లుబికిన ప్రవాహాలను గురువు తనవైపుకు త్రిప్పుకుంటాడు. అంతే అప్పటి నుండి కొంతకాలం వరకు ఆ పెల్లుబుకుతున్న వారందరూ తమ తమ కుసంస్కారాలతో గురువును దుమ్మెత్తిపోస్తారు. నానావిధ వికారాలన్నింటినీ ఆయనపైకే ప్రయోగిస్తారు. గురువు వాటిని ఆనందంగా స్వీకరిస్తాడు. ఇప్పటికైనా వాళ్లు కడగబడుతున్నారు కదా!, అని సంతోషిస్తారు. ఆ కుసంస్కారాల లోతులను బట్టి ఎంతకాలం వారు గురువును ద్వేషిస్తారన్నది నిర్ణయమౌతుంది. అలా కావలసినంత కాలాన్ని తీసుకున్న తర్వాత వాళ్ళు మామూలు మనుషులై, గురుమూర్తికి దగ్గరై నమస్కరిస్తారు. శిష్యులను రూపుదిద్దుతున్న వేళలో గురువుకు ఇలాంటి విచిత్రమైన స్థితిగతులు తప్పవు. అన్నింటికీ సిద్ధమయ్యే అతడా గురుత్వమనే బాధ్యతను స్వీకరిస్తాడు. పవిత్రమైన ప్రేమతో అన్ని స్థాయిలలోని వారినీ **'సహిస్తాడు'**. వారితో **'సహవసిస్తా'**రు. చూసే వారికి ఈ దృశ్యాలన్నీ బాధను కలిగించవచ్చు. ఇబ్బందికరంగానూ ఉండవచ్చు. గురువునకు మాత్రం ఈ సన్నివేశాలన్నీ కర్తవ్యంలోని భాగాలు. వీటికి పైన ఒక సూక్ష్మం ఉంది. మహాభారతంలో భీష్మాచార్యుడు–ధర్మజునికి ఉపదేశించిన సూక్ష్మ అంశమిది. ఇద్దరు మనుష్యులు ఎలా కలుస్తున్నారు, ఎలా విడిపోతున్నారు? ఈ కలయికలు, విడిపోవటాలు వెనుక గల కథ ఏమిటన్నది వివరిస్తూ భీష్ముడంటాడు కదా! ఒక నది ప్రవహిస్తూ ఉంది. ఆ నదికి రెండు వైపులా పెద్ద పెద్ద చెట్లు ఉన్నాయి. ఆ చెట్లు తమ కాలం పూర్తయిన తరువాత ఎండి మ్రానులై విరిగి ఆ నదిలో పడుతున్నాయి. పడి ఆ ప్రవాహంలో కొట్టుకుపోతున్నాయి. ఇక్కడే గమనించవలసిన





ఎంత చీకటికి అంతే వెలుగు అవసరం. ప్రఖ్యాత రచయిత ఆర్థర్ కోయిస్లర్ మాటల్లోనే చూస్తే "మేనాలోంచి కుంకుమపువ్వు రంగు శాలువాతో పరమాచార్యస్వామి బయటకు వచ్చారు. సన్నగా ఉన్న స్ఫురద్రూపం. మా గదికి వచ్చి ఆసీనులై నన్ను పరకాయించి చూసారు. గదిలో ఉన్న వారంతా లేచి సందులో నిలుచున్నారు. వివేకానంద కళాశాలకు చెందిన వేదాంతోపన్యాసకులు మా సంభాషణను తర్జుమాకు పూనుకున్నారు. అర్ధనిమిషం మౌనం వహించారు. అప్పుడు ఆయన ముఖంలోని అప్రతిమాన తేజోస్సును ఆలోకించాను. ఆయన వదనం తపశ్చర్యచే వాడి ఉన్నది. కాని నేత్రాలు మాత్రం కాంతి పుంజములుగా నున్నవి. పెదవులు మెల్లమెల్లగా కదులుతున్నాయి. "స్వామి ప్రశాంతత, వారి నవ్వు నన్ను అట్లే ఆకర్షించింది. అట్టి అమాయకమైన నవ్వును నా జీవితంలో నేను చూసి ఎరుగను. ఆ నవ్వులో ఏదో సమ్మోహనం, ఏదో ప్రేమశక్తి ఓతప్రోతంగా ఉంది. ఆ ముఖ మండలంలో ఒక దైవత్వం ప్రస్ఫురిస్తుంది. అఖండమైన జాలి, అనురాగమూ ఉట్టిపడే, ఏసుక్రీస్తు ముఖాన్ని చిత్రాలలో చూచి ఆశ్చర్యపడ్డాను కానీ, ఈ వశీకరణ శక్తిని అక్కడ చూచానా అని సందేహిస్తున్నా" అని తన అనుభూతికి అక్షర రూపమిచ్చాడు తన "ది లోటస్ అండ్ ది రాబట్" అనే గ్రంథంలో. స్వామివారి దివ్యత్వాన్ని ప్రస్తుతిస్తూ ఎందరో సారస్వతులు బహుభాషలలో తమ ప్రేమను వ్యక్తం చేసారు.

మానవ జీవిత పరమార్థాన్ని జిజ్ఞాసువులు, ముముక్షువులు ఎలా మలచుకోవాలో, మార్చుకోవాలో స్వామివారు ఎంతో హృద్యంగా తెలియచేసారు. వారి మాటల్లోనే "మానవ జీవిత వృక్షానికి కాచే సరియైన ఫలం జ్ఞానం, సుజ్ఞానం కలిగిన మానవుడు ఆదర్శపురుషుడు. అతనికి అనుబంధము లేక విరక్తి, రెంటితోనూ సంబంధం లేదు. అతను 'కష్టాలు' అని పిలవబడే అంశాల బరువు క్రింద నలిగిపోడు. జ్ఞానమనే కొలనులో కష్టాలనే దుంగలు తేలిపోనిస్తాడు. జ్ఞానికి కేవలం పరమాత్మ మాత్రమే సత్యము మరియు వాస్తవము. దసరా నాటి బొమ్మల కొలువులో కనిపించే అన్ని బొమ్మలలోనూ మట్టి ఉన్నట్లు, అన్ని జీవులలోనూ ఉన్నది కేవలం పరమాత్మ మాత్రమేనని స్పష్టంగా తెలుస్తుంది. జ్ఞానికి ఈశ్వరుడు తప్ప తక్కినదంతయు మృతమే. మృతమనగా చచ్చునది అని అర్థం. మరణం మరుజన్మకు బీజకారణం. మరుజన్మ లేక మరిగిపోవుటకు అమృతమని పేరు. అమృతముగా నుండుకదొక్క దైవమే! మృతులమగు మనకు అమృతస్థితి నీయగల శక్తి ఆయనకు గలదు. దుఃఖించుచు

మనము చనిపోయిన, మనకు దుఃఖించెడి జన్మమే కలుగును. ఆనందముగా ప్రాణత్యాగము



భగవంతుని ఉనికిని ధృడం చేసే సంవిధానానికి సాక్ష్యమే!

త్రికాలజ్ఞులు అయి ఉండి త్రికాల పూజలను సలుపవలసిన పీఠ పరంపరా బాధ్యతలను కలిగి ఉండి కరుణాపూర్ణులై నైతిక విలువలను మరిచిన మనుషులను కూడా తల్లీ, తండ్రి కంటే ఎక్కువగా వాత్సల్యాన్ని వర్షించి కుల, మత, జాతి, దేశ, విదేశ, జీవ భేదమేమి చూపక సర్వజీవులను ఉద్ధరించ యత్నించిన ఆ యతివరేణ్యుని గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే! సత్సంప్రదాయ కుటుంబంలో పుట్టి దొంగ సాక్ష్యాలను చెపుతూ పొట్టపోసుకుంటున్న అతనిని సన్మార్గంలోకి తీసుకువచ్చినా, మతం మారదామని ఆలోచిస్తున్న యువకునికి సమున్నత సత్యాన్ని తెలియచెప్పి, పతనం కాకుండా చూసినా, అత్యాశ్రమంలో ఉండీ పరమత సమనాన్ని పాటించక ఇతర మతాలను తూలనాడే సన్యాసులకు చెంపపెట్టులా 'మసీదు కూడా దేవాలయమే కదా', ఇక్కడ నుండి మరో చోటుకు తరలించటమేమిటని ప్రశ్నించినా, జగద్గురువు అంటే 'జగత్తును' గురువుగా చూడాలన్న, చూస్తానన్న నిరాడంబరతను ఓ వంక త్రికరణశుద్ధిగా పాటించినా, భగవదనుభూతికై కష్ట, సుఖాలకు వెరవక జిజ్ఞాసువులై భారతావనికి వేంచేసిన పాల్ బ్రంటన్, అర్థర్ కోయిస్లర్ వంటి ఎందరెందరో విదేశీయులకు ఉన్న ఆధ్యాత్మికతృష్ణను ఓ వంక తీరుస్తూనే మరోవంక వారిలో ఉన్న ధర్మ సందేహాలకు ఇష్టాగోష్టిగా సమాధానాలు చెపుతూనే, ప్రత్యక్ష దైవానుభూతిని ప్రసాదించినా, చివరకు 'గోవు'కోసం అడవిలో ఉండిపోయిన క్షణాల్లో తన ప్రాణాలను సైతం లెక్క చేయని ధీరత్వం చూపినా అది పరమాచార్యస్వామి వారికే చెల్లింది. తల్లిదండ్రులు లేని బిడ్డలకు చదువు చెప్పించి వారి విద్యా విషయకంగా ఫీజులు చెల్లించి, ఉద్యోగమిప్పించడం, చివరకు అదే బిడ్డ తప్పు చేస్తే వారే అందుకు బాధ్యత వహించడం, వారి మానవతా వాదానికి పరాకాష్ట. వారి దేహాన్ని ధరించిన విభూతిని స్వీకరించి ప్రాణాలు నిలుపుకున్న భక్తజనం ఓ వంక! అదే భక్తజన సామాన్యంలో నైతిక విలువలు నింపి, భగవంతునివైపుగా అడుగులు వేయించాలన్న స్వామివారి తపన మరో వంక! ఆలోచిస్తే సామాన్య మానవుని కష్ట, సుఖాలను, ఈతి బాధలను పంచుకునే సాటి మనిషి కూడా కరువైపోతున్న కాలంలో 'పీఠాధిపతి'గా ఉంటూ కూడా 'సజ్జన హృదయాలకు' సాంత్వననిచ్చి 'దుర్జన హృదయాలలో' మార్పును తెచ్చి, మనుషులుగా మార్చి, జన్మజన్మలుగా తరింపుకు నోచుకోని జీవులకు ప్రారబ్ధభారాన్ని తగ్గించడానికి స్వామివారు శతాయుష్కులు కావాల్సిందే!





చిత్రం వుంది. ప్రయాణం చేస్తున్న ఆ చెట్ల మ్రానులను ఆ ప్రవాహమే దగ్గరయ్యేట్టు చేస్తుంది. ఆ దగ్గరయిన రెండుమ్రానులు కొంతకాలంపాటు కలిసి ప్రయాణం చేస్తాయి. అటు పైన ఏదో ఒక క్షణంనుండి ఆ ప్రవాహమే ఆ మ్రానుల్ని ఎడం చేయడం మొదలుపెడుతుంది. ఇక అవి క్రమంగా ఎడమై దేని మానాన అవి ప్రయాణం చేస్తుంటాయి. మళ్ళీ ఎప్పుడో ఆ ప్రవాహమే కలుపుతుంది. ఇక్కడ కలయికలూ, విడిపోవడాలు మ్రానుల వశంలో లేదు. ప్రవాహ గతి పైన ఈ కలయికలూ, విడిపోవడాలు ఆధారపడి ఉన్నాయి. సరిగ్గా మానవుల కథా అంతే! ఈ మానవులు ఆ మ్రానుల వంటివారు. ఈ మ్రానులను నడిపించే ప్రవాహమే కాలము. కాలప్రవాహగతి పైన మానవుల కలయికలూ, ఎడబాటులూ ఆధారపడి ఉన్నాయి. ఇదీ అసలు సత్యం. భీష్మాచార్యుడు చేసిన ఈ ఉపదేశం చాలా లోతైనది. ఈ యదార్థాన్ని గురించి వర్ణిస్తూనే పురాణ ఇతిహాసాలు అనేకచోట్ల **'సర్వము కాలవశము'** అని చెబుతూ ఉంటాయి. అకారణంగా ఒక మనిషి మనకు దూరమైనప్పుడు గుర్తు తెచ్చుకోవలసింది ఈ ఉపదేశాన్నే. మళ్ళీ ఆ కాలప్రవాహానికి తెలుసు, మనను ఎప్పుడు కలిపి నడిపించాలో! కాలగతి ఒక పట్టాన అంతుపట్టేది కాదు. కానీ, మన ప్రవర్తన సరైనది అయినంతవరకు అది ఏది చేసినా మన కొరకే చేస్తుంది. మన వ్యక్తిత్వానికి మెరుగు పెట్టడానికే చేస్తుంది. మనని మరింత సమర్థులుగా రూపుదిద్దడానికే చేస్తుంది. మనను మరింత 'పవిత్రులుగా' నిలబెట్టడానికే చేస్తుంది. మీరు చెబుతున్నవన్నీ నాకు బోధపడుతున్నాయి. కాని ఈ దారుణమైన దృశ్యాలవల్ల ఉద్యమం తాత్కాలికంగానైనా దెబ్బ తింటున్నట్లు కనబడుతోంది కదా! మరి దీనికి పరిష్కారం ఎలాగ? అని మీరనవచ్చు. నాకు రామాయణంలోని ఒక సన్నివేశం గుర్తొస్తున్నది. ఇతడు శత్రువుకి తమ్ముడు. అంత తొందరగా ఇతనిని నమ్మకూడదు అని విభీషణుడి గూర్చి సుగ్రీవుడు అంటాడు. అప్పుడు శ్రీరాముడంటాడు కదా. **శరణు వేడిన ప్రతివాడికీ అభయం పట్టడం నా వ్రతం. అలా శరణువేడిన వారినెవ్వరినీ నేను అనుమానించను. నాకు ఆత్మీయులుగానే పరిగణిస్తాను. వారి రక్షణ భారాన్ని నేను స్వీకరిస్తాను. నీవన్నట్లుగా కొంతకాలం పోయేసరికి వారిలో ఒకరికి బుద్ధి వక్రించిందనుకో అప్పుడు వారిని దమిస్తాను.** ఈ వాక్కులు నాకు బాగా నచ్చాయి. మన దగ్గరకు ఎందరో ఎన్నెన్నో విధాలుగా వస్తారు. వారిలో అన్ని స్థాయిల వాళ్ళూ ఉంటారు. **వారికి అభయం పట్టి** చేయూతనివ్వడం నా కర్తవ్యం. వారికి చేయవలసింది చేసి పెట్టడం **నా ధర్మం.** అలాంటి స్థితిలో వారిలో ఎవరికైనా బుద్ధి వక్రిస్తే వారు తప్పకుండా ఈ ఉపాధి నుండి



వ్యక్తమవుతున్న **ధర్మతేజం**చేత దమింపబడతారు. ఇంక అలాంటప్పుడు మనం అడుగడుగునా మనను చేర వస్తున్న వారిని అనుమానించడం ఎందుకు? చేరవచ్చిన ప్రతివారినీ అనుమానించడం దారుణమైన అంశం కదా! అలా అనుమానిస్తూ నానా జాగ్రత్తలు పడటంకన్నా, రాముడిలాగ నిలబడటమే నాకిష్టం. మనం ఎవరినీ అనుమానించకూడదు. చేరవచ్చిన ప్రతి వ్యక్తినీ దేవుని రూపంగా భావించి మనం సేవ చేయవలసిందే. అతడు మధ్యలో వేరు విధంగా ప్రవర్తిస్తాడంటారా? అతన్ని దమించేందుకు ధర్మతేజం ఎలానూ ఉండనే ఉన్నది కదా! **మనం ఆచరిస్తున్న ధర్మమే మనకు రక్ష.** ఎట్టి పరిస్థితులలోనైనా మనలను నిలబెట్టుకునేది ఆ **'ధర్మమే'.** "మీ వివరణ బాగుంది. అప్పుడే మాకు ఆదర్శం దొరుకుతుంది. **(ఆదర్శాల దర్శనమే నిజదర్శనము)** ఇప్పుడు నాకు చాల సంతోషంగా, తృప్తిగా ఉంది. ఏది, ఏమిటి అన్నది తెలుసుకున్న తర్వాత నాకు చాల హాయిగా ఉంది అంటూ పరవశించిపోయాడు ఆ యువ మేధావి!

**– మాటల మధ్యలో రాలిన ముత్యాలు (మాస్టర్ ఇ.కె.గారి గురించి మాస్టర్ ఎం.కె.గారు)**

## సదాశయం - సదా ఆశీస్సుల సమయం

నా పేరు రవి శంకర్. మా స్వస్థలం బూసాయవలస గ్రామం, విజయనగరం జిల్లా. ఉద్యోగరీత్యా మేము సియాటల్, అమెరికాలో ఉంటాము. నేను మొదట బాబా మరియు గురువుగారి వద్దకు ఎలా వచ్చాను అనేది చెప్తాను. నేను ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖపట్నంలో ఇంజనీరింగ్ చదువుకొనే రోజులలో ప్రతి ఆదివారం సాయంత్రం ఈస్ట్ పాయింట్ కాలనీ, పెదవాల్తేర్‌లో శ్రీషిర్డి సాయిబాబా మందిరానికి వెళ్తుండేవాడను. మందిరంలో గడిపే కొద్ది సమయంలో బాబా గారి ఏకాదశసూత్రాలు నా మనసుకు హత్తుకొనేవి. బాగా చదువుకొని మంచి మార్కుతో పాస్ కావాలని అడిగేవాడిని. ఆయన ఆశీస్సులతో డిస్టింక్షన్‌లో పాస్ అయ్యాను. ఆ తరువాత సుమారు 2000వ సంవత్సరంలో మా మేనమామగారింట్లో మొదటిసారి గురువుగారి ఫోటో చూసాను. అప్పట్లో అంతగా అవగాహన లేక పెద్దగా పట్టించుకోలేదు. ఆయన గురించి తెలుసుకోవడానికి కూడా ప్రయత్నం చేయలేదు. తరువాత ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో వున్న రోజులలో ఐ.డి.పి.ఎల్ కాలనీలో అన్ని మందిరాలతో పాటు, బాబా మందిరానికి కూడా రెగ్యులర్‌గా వెళ్తుండేవాడను. అది 2002వ సంవత్సరం, ఏప్రిల్‌మాసంలో బాబాగారి ఆశీస్సులతో మొదటిసారి ఉద్యోగనిమిత్తం సియాటల్‌కి వెళ్ళవలసి వచ్చింది. మే మాసంలో మేము ఉంటున్న అపార్ట్‌మెంట్ కమ్యూనిటీలో శ్రీసాయిబాబా సత్సంగం





వెళ్ళిపోయాడు. ఇది యెంత చక్కని పరిష్కారం! ఇట్టివెన్నో. ఆకొన్నవారికి అన్నం ఆహారం. ఆపన్నులకు కరుణా పూర్ణదృష్టి, ప్రేమపూర్ణ సూక్తులు మధురాహారం.

అట్టి శ్రీవారి వయస్సు వారి తపోమయమైన జీవిత విధానంపై ఎట్టి ప్రభావమూ చూపలేక పోయింది. తర్వాతి తరం పీఠాధిపతులైన జయేంద్ర, విజయేంద్ర సరస్వతీస్వాముల అభ్యర్థన మేరకు స్వామివారు కంచికి వేంచేశారు. అలా 1984–1993 సం॥లు ఆర్తజనులకు నిత్యకల్యాణమయ్యిందని చెప్పుకోవచ్చు.

ఎన్నో ఆలయాల పునఃప్రతిష్ఠలు, నవీనకరణ స్వామివారి సూచనల మేరకు జరుపుకున్నాయి ఈ కాలంలో. పుత్రార్జున ఆలయ నవీనకరణ, పునఃప్రతిష్ఠ, కావేరీపాక్కమ్ శివాలయం, ద్వారకలో శివాలయ నిర్మాణ, కుంభాభిషేక కార్యక్రమాలను పూర్తి నిబద్ధతతో పూర్తి చేసి, శ్రీఎం.పి.బిర్లా స్వామివారి చరణాల చెంతచేరి అనుగ్రహాశీస్సులనందుకున్నారు. 1991సం॥ కంచి శ్రీమఠాన్ని నవీనకరించడానికి శ్రీజె.డి.బిర్లా ముందుకు రావడం, వారి వినతి మేరకు స్వామివారి అనుమతి లభించడమూ జరిగాయి. ఈ కార్యక్రమంలో స్వామివారి కోసం ఒక గదిని నిర్మించాలని తలచారు అందరూ. అదీ వారు నిత్యం దర్శనమిచ్చే గదికి ఎదురుగానే. ఈ కార్యక్రమమంతా రెండు సంవత్సరాల తరువాత 1993వ సంవత్సరానికి పూర్తయింది. స్వామివారు అవనికి వేంచేసి శతాబ్ది (నూరు) వసంతాలు పూర్తి చేసుకోవడానికి సమయం ఆసన్నమైంది.

సుమారు శత సంవత్సర పయనం, అందునా పదమూడు సంవత్సరాల బాలునిగా పీఠాన్ని అధివసించి ఆసేతు హిమాచలము పాదచారియై సంచరించి జన సామాన్యాన్ని ఉద్ధరించిన వైనం. ఇక్కడ ఒక్క విషయాన్ని స్పష్టంగా గమనించాలి. జగద్గురువులు నూరు వసంతాలు జీవించడం అరుదు. అందునా మహాత్ముడు, పీఠాధిపతి అనే రెండు సమున్నత తత్త్వాలు మిళితమై అవనిపై అనుగ్రహవర్షం కురిపించడము ఒక స్వర్ణయుగంగానే చెప్పుకోవాలి. ఈనాడు సాంఘిక మాధ్యమాలన్నింటిలో స్వామివారి లీలా వినోదాలను ఎంతోమంది పంచుకుంటున్నారు, తమను తాము తరచి చూసుకుంటున్నారు. ప్రతీ అనుభవంలోనూ ఒక అంతర్లీనమైన సందేశం అందుతోంది. సద్గురుస్వరూపాలలో వ్యక్తమయ్యే భగవంతుని ఉనికి, ఏనాటికైనా భగవంతుని పొందాలన్న ఆశ కల్గిన జీవులకు ఒక భరోసా, ధర్మాచరణను మార్గంగా స్వీకరించిన సుజనులకు కష్టం కలిగే కాలంలో గురుచంద్రులు చేయిపట్టి నడిపిస్తారన్న ధీమా, ఇలా ప్రతీ సందర్భం సద్గురు భక్తవిజయమే.



**కృపాసాగరుని తల్లి ఒడి. అట్టి సద్గురు సన్నిధి లభించడం ఎన్నో జన్మల పరిణామం. ఎన్నో జన్మల సద్గురుశ్రమకు కొలమానం. బాహ్యాడంబరాల బరువును దింపుకోవడానికి అసలే ఇష్టపడని మానవజన్మకు చక్కటి పరిష్కారం సద్గురు సన్నిధానం. అలాంటి ఆనంద మలయమారుతాలు శ్రీచంద్రశేఖర సరస్వతీ స్వామివారు, శ్రీసాయిబాబా, శ్రీబాబూజీ వంటి సద్గురుచంద్రుల దివ్యసన్నిధానాలు.** ఇక్కడ ఉండే విశేషమేమంటే ఆ సన్నిధానాలలో వ్యవహారికులతో వ్యవహారము, ఆర్తులకు ఆశ్రయము, జిజ్ఞాసువులకు జ్ఞాన ప్రసాదము, పండితులలో కూడా తృష్ణను రేకెత్తించే తత్త్వవిచారము, సునిశిత హాస్యము, శ్రేయోదాయకమైన చతురత ఇవి మహాత్ములకు పెట్టని ఆభరణములు. రామాయణ విశేషాలను తెలియచెపుతూ శ్రీభాష్యం అప్పలాచార్య స్వామివారు చెపుతారు “మానవరూపంలో ఉన్నారు కదా! వారూ మన సాటి వారే అని భావించరాదు. అవతారపురుషుల గాంచి! వారు మనకై దిగివచ్చిన వారు, మనం పడిన వారము. ఇద్దరూ ఒకటి కాలేరు కదా!” అంటూ అలా జీవితాన్ని భవసాగరంగా భావించి మునిగిపోతున్న మనకు జీవితసారాన్ని చవి చూపించడానికి అరుదెంచిన సద్గురుచంద్రుల చరణాలే మనకు సదా శరణాలు.

మన కంచి కథలోనికి వెళ్ళేముందు పైన ఉదహరించుకున్న శ్రేయోదాయక చతురతకు తార్కాణమైన ఒక చక్కని అనుభవాన్ని దర్శిద్దామా? సున్నితమైన హాస్యంతో వ్యవహారాన్ని పరిష్కరించటం పరమాచార్య స్వామివారికి ఆజన్మసిద్ధమైన ప్రతిభ. ఒక చిన్న సంఘటన, మేము శ్రీవారి సన్నిధిలో మా గ్రంథాన్ని చదువుతుండగా స్వామివారి దర్శనార్థమై ఒక ఋగ్వేద ఘనపాఠి వచ్చాడు. ఆయన స్వామివారికి చిరపరిచితమైన వ్యక్తియే. స్వామివారికి సంప్రదాయానుగుణంగా నమస్కరించి చేతులు జోడించి సవినయంగా తనకు సన్యాసదీక్ష ననుగ్రహించవలసినదిగా స్వామివారిని ప్రార్థించాడు. స్వీకరించే అర్హతలేదని స్వామివారాయన ముఖభంగిమలను చూచి గ్రహించారు. మెల్లగా చిరునవ్వు నవ్వుతూ ఋగ్వేద మంత్రానికొకదానికి పదం, జట, క్రమం, ఘనం – చెప్పమని కోరారు. కోరినదే తడవుగా అన్నిటినీ చక్కగా శాస్త్రీయంగా చెప్పారు. ఆ సమయంలో దేవీ ప్రసాదంగా కామాక్షీ కోవెలనుండి ఒక పుష్పమాలను శిష్యులు తీసుకువచ్చారు. స్వామివారామాలను ఆ ఘనపాఠి మెడను శిష్యులచేత అలంకరింపజేశారు. స్వామివారు తనపై చూపిన అనుగ్రహానికి ఆ ఘనాపాఠి పరవశం చెందాడు. “మీరు ‘దండం’ అడిగారు. ‘దండ’ యిచ్చాను. ఒక ‘సున్నా’యే లోపించింది. తృప్తిపడండి” అని ఓదార్చారు. ఆ ఘనాపాఠి – తృప్తిపడి స్వామివారి యాదేశాన్ని శిరసావహించి





జరుగుతుంది అని స్నేహితుల ద్వారా నా భార్య భవానికి తెలిసింది. ఇది విని నేను మరియు నా స్నేహితుడు కలిసి సత్సంగానికి వెళ్ళడం జరిగింది.

అప్పట్లో సత్సంగంలో ఎవరితో పరిచయం లేదు. ఆ సత్సంగంలో బాబాగారి ఫోటోతో పాటు మరొక గురువు ఫోటో చూసాను. నేను బాబాగారి కోసం వచ్చాను, ఈయన వాళ్ళ గురువుగారులా ఉన్నారు అనుకున్నాను. బాబాగారి ఆశీర్వాదాలు మరియు ప్రసాదం తీసుకొని తిరిగి వచ్చేసాము. నా తెలివి తక్కువతనమో లేక అజ్ఞానమో తెలియదు, కనీసం ఆయన ఎవరు అయి ఉంటారని అడిగి తెలుసుకొనే ప్రయత్నం కూడా అప్పట్లో చేయలేదు. ఇక్కడ మీకు ఒక సంశయం రావచ్చు. నేను మొదట్లో ఒక ఫోటో వైజాగ్‌లో చూసాను కదా, మరి ఆ ఫోటోతో పోల్చి చూస్తే ఇద్దరూ ఒకే వ్యక్తి అని తెలియాలి కదా! కాని ఇక్కడ ఈ రెండు ఫోటోలు డిఫరెంట్ కనుక నేను గుర్తించలేకపోయాను అనే కంటే, గుర్తించడానికి ప్రయత్నం చేయలేదు. కొద్ది నెలలు తరువాత హైదరాబాద్ తిరిగి రావడం మరియు 2003 జనవరిలో మళ్ళీ అదే సిటీకి వెళ్ళాను. అప్పుడు 8 నెలల సమయంలో అప్పుడప్పుడూ సత్సంగాలకి వెళ్ళేవాడిని అనేకంటే హాజరు వేసుకొనేవాడిని. అప్పటికి కూడా గురువుగారి గురించి అంతగా అవగాహన పెంచుకోలేక పోయాను. ప్రసాదం మాత్రం పుష్టిగా ఆరగించేవాడిని. అక్టోబర్ నెలలో తిరిగి స్వదేశానికి వచ్చిన తరువాత సుమారు ఒక సంవత్సరం వరకు అవకాశాలు రాక హైదరాబాద్‌లో పని చేసాను. నా వీసా వాలిడిటి అయిపోతుంది అని, మరొకసారి అవకాశం వస్తే బాగుంటుందని మనసులో బలమైన కోరిక కలిగింది. ఈ అవకాశం వస్తే ఈసారి సత్సంగానికి ప్రతివారం క్రమం తప్పకుండా వెళ్తానని బాబా మరియు గురువుగార్లను వేడుకున్నాను. మళ్ళీ అదే సిటీకి ప్రాజెక్ట్ పని మీద వెళ్ళి ముందు కంపెనీకే (మైక్రోసాఫ్ట్) కాంట్రాక్టర్‌గా జాయిన్ అయ్యాను. అప్పటినుండి రెగ్యులర్‌గా సియాటల్‌లో సత్సంగానికి వెళ్ళేవాడిని. అప్పటినుండి గురువుగారు సాధారణ వ్యక్తి కాదని ఆయన మహాపురుషులని అర్థం అవుతూ వచ్చింది. సియాటల్ గురుబంధువుల అనుభవాలు వింటూ మనసులో చెప్పలేని ఆనందం ఉరకలేస్తూ ఉండేది. ఆ గురుబంధువులందరికి నా కృతజ్ఞతలు.

2005 జనవరిలో సత్సంగంలో (శనివారం) బాబా, గురువుగార్ల ఫోటో ముందు నా ప్రాజెక్ట్ గడువును పెంచాలని, అలా అయితేనే నా కుటుంబం ఇండియా నుండి జాయిన్ కాగలదని వేడుకున్నాను. ఈ కోరిక తీరిస్తే నా ఈ జన్మాంతం మీరే నా గురువుగారు అని కూడా



వేడుకున్నాను. ఆశ్చర్యం ఏమిటంటే, సోమవారం ఆఫీస్‌కు వెళ్ళి ఎంట్రన్స్ తలుపు తీస్తూవుంటే నా మేనేజర్ (నెల రోజుల నుండి నా రిక్వెస్ట్ రిజెక్ట్ చేస్తూ ఉన్నారు, కారణం నా ప్రాజెక్ట్ గడువు మూడునెలలు మాత్రమే) నాకు ఎదురుగా వచ్చి అభినందనలు తెలుపుతూ ఉన్నారు. నాకేమీ అర్థం కాలేదు. బాబా మరియు గురువుగారి ఆశీస్సులతో నా ప్రాజెక్ట్ గడువు 18 నెలలు పెంచారని ధ్రువపరిచారు. అంతులేని ఆనందంతో మనసు ఊగిసలాడుతూ, చివరకు నా కుటుంబం ఒక వారం లోపలే నా దగ్గరకు వచ్చేటట్లు సద్గురు సాయిబాబా మరియు పూజ్య గురుదేవులు సాయినాథుని శరత్‌బాబూజీ ఆశీర్వదించారు. అక్కడ నుండి ఆరంభమైన ఆనంద ప్రయాణం ఈ రోజు వరకు అంచెలంచెలుగా పెరుగుతూ వస్తూ వుంది. ఇన్ని కోరికలు తీరుస్తున్న గురుదేవులను దర్శనం చేసుకోవాలని, ఆ అవకాశాన్ని అందరి కుటుంబ సభ్యులకు (అమ్మ మరియు నాన్నగారితో సహా) కావాలని మనసులో వేడుకున్నాను. **అడిగినంతనే గ్రక్కున వరములిచ్చెడి ఇలవేల్పు సద్గురు సామ్రాట్ శ్రీసాయిబాబా అయితే, అవసరానికి అడిగినది ఆలస్యం చేయకుండా ఇచ్చే సద్గురుచంద్రులు శ్రీబాబూజీ.** మొట్టమొదటిసారిగా ఆ మహానుభావుని ప్రథమ దర్శనం '2006 డిసెంబర్ 27న', మా అందరికి షిర్డి పుణ్యక్షేత్రంలో జరిగింది. ఆ రోజు నుండి మా కుటుంబానికి నిజమైన సాయిపథ ప్రయాణం మొదలైంది.మొదటి దర్శనంలోనే మా బాబు తుషార్‌కు అక్షరాభ్యాసం మరియు మా పాప సాయికీర్తనకు అన్నప్రాసన గురువుగారి చేతుల మీదుగా జరగడం మాకు దొరికిన అరుదైన అదృష్టం. అప్పటి నుండి మా కుటుంబ సభ్యులందరికీ ఎన్నెన్నో అనుభవాలను ప్రసాదించారు గురువుగారు. ఆ తరువాత 2007లో కొన్ని కుటుంబ సమస్యలు తలెత్తడం, వీటి పరిష్కారానికి అన్ని మార్గాల ద్వారా ప్రయత్నం చేసి విఫలమై, చివరకు గురువుగారికి స్వయంగా చెప్పుకొన్నాక అసాధ్యమైన పరిష్కారమార్గాన్ని సుసాధ్యం చేసి ఈ కుటుంబాన్ని ఆ సమస్యల వలయం నుండి గట్టెక్కించారు ఆ నడయాడే దైవమైన శ్రీశరత్‌బాబూజీ.

ఈ అనుభవ పరంపరలో భాగంగా, 2007 నుండి మా నాన్నగారు నాతోపాటు ప్రతిరోజూ సత్సంగాలలో పాల్గొనడం, గురువుగారి సత్సంగభాషణాలకు ప్రభావితులై గురువుగారికి నచ్చే మార్గంలో, మెచ్చే విధంగా బాబా మరియు గురుదేవుల ఆశీర్వాదాలతో ఒక మందిరం నిర్మిస్తే బాగుంటుందని తలంపు రావడం (2010) ఆ తరువాత స్థలం మరియు కావల్సిన వనరులు వారి ఆశీస్సులతో సరి అయిన కాలంలో కుదరడం, మందిర నిర్మాణ కార్యక్రమం జరగడం ఒక మెరుపులాగా





వారి చరణాల చెంత సమర్పణ కోసమేనని గుర్తిస్తే ప్రతీక్షణం 'ఆనందం'గా ఉంటే అది 'శ్రీసాయి'తో నిత్యసాంగత్యమే! **"మీరు ఎంతో ఎంతో ఆనందంగా ఉండాలని ఆ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మీ చుట్టూ ఉండే వాతావరణాన్ని, ఇతరులను ఆనందంగా ఉండేటట్లు చెయ్యాలని నేను కోరుకుంటాను. మీరు ఎంత ఆనందంగా ఉండాలంటే, మీరొక్కరే ఆనందంగా ఉంటే సరిపోదు, మీ చుట్టుప్రక్కల వారందరూ కూడా ఆనందంగా ఉండాలి"** అంటారు శ్రీబాబూజీ. అట్టి ఆనందం మన చుట్టూ ప్రసరిస్తుండాలంటే అత్యంత ఆవశ్యకం సంయమనం. **– గురుకృప**

## గురుకృపాలహరి

మహాత్ముల గాథలు మానవజాతికి మహిత పదములు. ఘన సుకృతుల చేసుకొనుటకు వెలుగు దివ్వెలు. సంసార తాపత్రయమే తప్ప సమ్మోహనమైన, సత్యస్వరూపుడైన భగవంతుని తెలియ ప్రయత్న మెరుగక పెంచీకటిలో పయనించు మానవజాతిని దైవంవైపుగా అడుగులు వేయించడానికి దివి నుండి భువికి దిగి వచ్చే ఋషిపుంగవులు, యోగులు, సత్యద్రష్టలు, ద్వారమందు వేచి చూడు తల్లిదండ్రులు మహాత్ములు. వీరిదంతా చేతల పథమేగాని, మాటల మూట కాదు. వారిదంతా అనుగ్రహ ఆశీర్వచన వెల్లువేగాని తప్పొప్పుల మీమాంస కాదు. వారిది మానవ జీవన సమగ్ర ప్రగతిపథమేగానీ, అనుచరులను ప్రోగు చేసుకొనే మతవాదంకాదు. వారిది ఆర్తత్రాణ పరాయణుల ఉద్ధరణే గానీ కీర్తి కాముకత్వపు కడపటి నీడ కూడా కాదు. అట్టి ఏ ఒక్క మహాత్ముని చరణస్పర్శకు నోచుకున్నా, అట్టి పరిపూర్ణ యోగిపుంగవుని బాటన నాలుగు అడుగులు వేసినా, అట్టి ఏ ఒక్క సత్యద్రష్ట యొక్క స్మరణ మనఃస్ఫూర్తిగా చేసుకున్నా, అట్టి ఏ ఒక్క తేజోమూర్తి దివ్య స్వరూపాన్ని మనోమందిరంలో ఒక్క క్షణం నిలుపుకున్నా, అట్టి ఏ ఒక్క పతిత పావనరూపుని చరణతీర్థాన్ని త్రికరణ శుద్ధితో స్వీకరించినా మానవ జీవితానికి అర్థం లభించినట్లే. పరమాత్ముని పొందే పయనంలో ఒక్క అడుగు వేసినట్లే! తరతరాల తరింపుకు బీజం పడినట్లే. పదాల్లో చెపితే అర్థమయ్యేదా ఈ సంతపథం. సద్గ్రంథాలు, పుణ్యతీర్థాలు అన్నీ ఆ పరిపూర్ణ భగవత్‌తత్వాన్ని పొందేందుకు ఉపకరణాలు మాత్రమే! **కానీ సద్గురువో! సద్గురువు సన్నిధో! కొన్ని లక్షల శక్తి క్షేత్రాల ఏకనిధి సద్గురు సన్నిధి. ఆ సన్నిధి సృష్టిలో జనించే ప్రతీ ప్రశ్నకు సమాధానం. ఆ సన్నిధి జ్ఞానజనితమైన 'నేను' అనే భావనకు చరమస్థానం. ఆ సన్నిధి సమస్త సృష్టిలో ఏ అత్యున్నత 'స్థితి'ని చేరితే 'రెండు'గా కనిపించదో, సృష్టితో ఏకత్వ స్థితి సంప్రాప్తిస్తుందో అట్టి స్థితిని అలవోకగా ప్రసాదించగల అనంత**



ఇక రెండవ వర్గం, ఎంత ఓర్పుగా ఉంటామో మనల్ని అంతగా పరీక్షిస్తుంటారు. ఇంకా ఇంకా ఇబ్బందులకు గురి చేస్తారు. ఒకనాడు ఒక సాధువు ఒక గ్రామం గుండా తన గమ్యం వైపుగా సాగుతుంటాడు. గ్రామస్థులు చెపుతారు ఆ దారిన వెళ్ళవద్దని, అక్కడ ఉన్న ఒక పెద్దత్రాచు నలుగురినీ కాటు వేస్తోందని.

సాధకుడైన ఆ సాధువు "నేను ఆ పామును నియంత్రిస్తాను, దానికి దారి చూపుతాను మీరు చింతించవద్దు" అని తెలియచెప్పి, ముందుకు సాగుతాడు. కనపడ్డ పాము సాధువును కూడా కాటువేయ యత్నిస్తుంది. సాధువు ఆ సర్పాన్ని మందలించి మంత్రాన్ని ప్రసాదిస్తాడు "మంచే చేస్తాను, కాటు వేయను" అంటూ దీక్ష వహిస్తుంది ఆ సర్పం. కొన్నేళ్ళ తర్వాత అదే దారి గుండా వెళుతూ అక్కడి ప్రజలను అడుగుతాడు సాధువు ఆ సర్పం జాడ ఏదని. ఈ మధ్యకాలంలో చూడలేదని, చనిపోయి ఉంటుందని అంటారు జనసామాన్యం. ఆ అవకాశం లేదే! నేను మంత్రదీక్షనిచ్చానంటూ ఆ సర్పం కోసం చూస్తాడు సాధువు. ఎదురుపడ్డ సర్పాన్ని చూసి దుక్కలా ఉండే నీవు బక్కగా అయిపోయావు ఏమైందని ప్రశ్నించిన సాధువుతో "మీరు చెప్పినట్లే నేను ఎవ్వరికీ హాని కల్గించలేదు, కానీ ఆకతాయిలైన కొందరు తోక పట్టుకుని చెట్టుకేసి కొట్టారు, ఆ గాయలతో ఇలా శల్యమైనాను" అని మొరపెట్టుకుంది ఆ సర్పం. నేను నిన్ను కాటు వేయద్దని చెప్పానే గాని బుస కొట్టవద్దని చెప్పలేదు కదా! అని ప్రశ్నించి కనువిప్పు కలిగించాడు సాధువు. కొన్ని సందర్భాలలో ఒకటి లేదా రెండు మాటల్లో మనకు కలుగుతున్న అసౌకర్యాన్ని గట్టిగా చెప్పవలసినదే, అవసరమైతే మందలించవలసిందే!

ఇక మూడవ వర్గం. వీరితో 'సంయమనం' కొరివితో తలగోక్కోవడం వంటిదే. సాధ్యమయ్యేది కాదు. అన్ని జీవుల్లోనూ ఉన్న పరమాత్మే 'పులి'లోనూ ఉంటాడు. అంతమాత్రాన పులిని వెళ్ళి ఆలింగనం చేసుకుంటామా? దూరంగా ఉండి చూస్తుంటాం, అవకాశం లేకపోతే మన దారి మనం చూసుకుంటాం. అంతేగాని పులితో సహచర్యం చేయం కదా! అందుకే శ్రీసాయిబాబా 'అక్కడి నుండి వెళ్లిపో' అన్నారు. పరుషభావాలు, విష సంస్కృతి కల్గిన జీవులు ఎదురుపడ్డపుడు దూరం నుండే నమస్కరించి మన 'ఆనంద'ఖజానా అయిన భగవంతుని వైపుగా సాగిపోవాలి. శీర్షికలో రాసుకున్నంత సులభం కాదు 'సంయమనాన్ని' పాటించడం, కానీ ఆ సహస్రశీర్షుడు అయిన సద్గురువును మనం ఎదుర్కొనే పరిస్థితులలో సవినయంగా ప్రార్థించుకుంటూ, ప్రపంచ భావాలను మన నెత్తిమీద పెట్టుకోకుండా, సర్వజీవభారాన్ని వహించేది తానేనని, కేవలం ఈ జీవితం





జరిగిపోయాయి. బాబా మందిరాన్ని బాబానే కట్టించుకుంటారు అన్న గురువాక్యానికి అనుగుణంగా మేము ఎవ్వరం ఆ స్థలంలో లేకపోయినా బాబా మరియు గురుదేవులు ముందు వుండి శ్రీసాయినాథుని ధ్యానమందిరం, బూసాయవలస జైత్రయాత్రను కొనసాగించారు. నవంబర్ 17, 2024 గురువుగారి ఆరాధనోత్సవ అనంతరం పూజ్య అమ్మగారు మరియు శృతి సాయినాథుని చేతుల మీదుగా షిర్డి పుణ్యక్షేత్రంలో గురువుగారి సన్నిధానంలో ఈ మందిర సాయిబాబా విగ్రహానికి ప్రథమ పూజ జరిగింది.

ప్రథమ పూజ కార్యక్రమంలో ఎందరో గురుబంధువులు సాయిబాబా నామాన్ని గుండె లోతుల్లోంచి ఎంతో ఆర్తితో పిలిచి వారి వారి ప్రేమను వ్యక్తపరిచాక, ఆరాధన అనంతరం సాయిబాబానే వచ్చారా అన్న అనుభవాన్ని చవిచూసారు. ఆ క్రమంలో భాగంగా హైదరాబాద్ గురుబంధువు రాజశేఖర్‌గారి ద్వారా మందిర నిర్మాణ డిజైన్ చేయించి, నెల్లూరు గురుబంధువు రామక్రిష్ణగారి ద్వారా గోపుర నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనపరిచి, ఎందరో గురుబంధువుల ప్రేమను, ఆత్మీయతను శ్రీసాయిబాబా నామం ద్వారా పంచి చివరకు ఫిబ్రవరి 16,2025న మా అమ్మ చేతుల మీదుగా శ్రీసాయిబాబా విగ్రహ ఆవిష్కరణ జరిపించారు.

సద్గురు శ్రీసాయిబాబా మరియు గురుదేవులు సద్గురు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ ఆశీస్సులతో శ్రీసాయినాథుని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం మా గ్రామంలో ఫిబ్రవరి 16, 2025న ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాకు చాలా అనుభవాలు చోటు చేసుకున్నాయి. వీటిలో రెండు చక్కని అనుభవాలను మీ అందరితోపాటు పంచుకొనే భాగ్యం గురుకృప పత్రిక ద్వారా రావడం నాకు దక్కిన అరుదైన అవకాశంగా భావిస్తూ, నా మొదటి అనుభవాన్ని పంచుకుంటున్నాను.

విగ్రహ ప్రతిష్ఠకు రెండు రోజుల ముందు నా మనసులో ఒక కోరిక కలిగింది. ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంతో మంది గురుబంధువులు చాలా సత్సంగ కేంద్రాల నుంచి వస్తున్నారు, బాబా మరియు గురుదేవులకు సంబంధించి గుర్తుగా ఒక చక్కని ఫోటో షిర్డి నుండి తెప్పించి ఇస్తే బాగుంటుంది కదా అనిపించింది. గురుబంధువులు బాబా మరియు గురుదేవులను వాళ్ళతో పాటు ఇంటికి ఆనందంగా తీసుకొని వెళ్తారు కదా, ఆ అనుభవాన్ని ఊహిస్తే మనసు పులకరింతలు వేస్తూ వుండేది. కోరిక అయితే బాగుంది గాని ఈ రెండు రోజులలో ఫోటో



షిర్డి నుండి ఎలా తెప్పించాలి? ఏ ఫోటో తీసుకోవాలి? ఇది అంతా సాధ్యమా? అన్న ప్రశ్నలు మనసును తొలిచేస్తూ ఉన్నాయి. సమయం తక్కువగా ఉన్నందువల్ల, ప్రాక్టికల్‌గా ఇది నా వల్ల సాధ్యం కాదు అని బాబా మరియు గురుదేవులకు విన్నవించుకొని జరగబోయే కార్యక్రమానికి మీ ఆశీస్సులు కావాలని కోరుకొంటూ మిగతా మందిర కార్యక్రమల్లో నిమగ్నమవడం జరిగింది. ఆ రోజు రానే వచ్చింది. అది ఫిబ్రవరి 16, 2025 ఆదివారం ఉదయం 8 గంటలకు శ్రీసాయినాథుని నారాయణరావుగారు షిర్డి నుండి వచ్చి మందిర కార్యక్రమాలను దీపంతో ఆరంభించారు. నా కోరికలో మొదటి భాగం షిర్డి నుండి ఫోటో తెప్పిద్దాము అని, ఇక్కడ షిర్డి నుండి గురుబంధువు వచ్చారు కాని కోరికలో రెండవ భాగము ఫోటో రాలేదు. నేను ప్లాన్ చేయలేదు. ఈ కోరికను ఊహించానుగాని, నా వల్ల కాక చివరకు బాబా మరియు గురుదేవులకు విడిచిపెట్టాను. సమయం ఉదయం సుమారు 8.30 గంటల నుండి 9గంటల మధ్య వైజాగ్ గురుబంధువులు చిరంజీవిగారు నా దగ్గరకు వచ్చి ఒక సంచి ఇవ్వబోతూ, ఇది శ్రీనివాసరావు గారు మీకు ఇమ్మని చెప్పారు అని చెప్పారు, ఇందులో కొన్ని ప్రింట్స్ ఉన్నాయి అని చెప్పారు. నేను ఉన్న హడావుడిలో, ఇవి తరువాత తీసుకుంటాను అందాక మీ దగ్గర పెట్టండి అని చెప్పి వెళ్ళిపోయాను. ఎంతో ప్రేమతో ఒక గురుబంధువు పంపించారు కదా, అవి ఏమిటి అని తెలుసుకొనే బాధ్యత కూడా నాకు లేదే అని తరువాత నాలో నేను బాబా గురువుగారికి క్షమాపణలు అడిగాను. రోజంతా దీని గురించి అసలు పట్టించుకోలేదు. సాయంత్రం 7 గంటల సమయంలో నా భార్య ఈ సంచిలో తెల్లటి గురుకృప కవర్‌లో ఉన్న ప్రింట్స్‌ని అందరికి పంచుతూ ఉన్నారు. ఈ సంఘటనను చూసి, పోనీలే నేను చేయలేకపోయిన పనిని తను చేస్తుంది అని ఆనందించాను కాని, అప్పటికి కూడా ఆ కవర్‌లో ఏముంది అని గమనించుకోలేకపోయాను. సమయం రాత్రి 10 గంటలు. ఒంగోలు నుండి విచ్చేసిన గురుబంధువు శ్రీనివాసరెడ్డి అంకుల్, నెల్లూరు గురుబంధువులు మరియు కందులపదం గురుబంధువులు అందరం మందిర ప్రాంగణంలో కూర్చొని సత్సంగంలా మేము అడుగుతున్న కొన్ని సందేహాలను అంకుల్ నివృత్తి చేస్తూ ఉన్నారు. నా చూపు కందులపదం గురుబంధువుల చేతులో నిగనిగలాడుతూ ఉన్న తెల్లటి కవర్ మీదకు నెమ్మదిగా తాకింది. అప్పుడు నా మనసుకు అనిపించింది, అసలు ఇందులో ఏముంది? శ్రీనివాస్‌గారు ఏమి పంపించారు అని. వెంటనే గురుబంధువు దగ్గరకు వెళ్ళి, అమ్మా ఈ కవర్‌లో ఏముందో చూడవచ్చా? అని అడిగాను.





మొగ్గుచూపుతుంటాడు. కనీసం కలిలో ఉన్న గొప్పతనం ఏమంటే "చేసిన గాని పాపములు సెందవు; చేయదలంచి నంతటం జేసెద నన్నమాత్రమున జెందు గదా కలివేళ బుణ్యముల్ 'కలియుగంలో ఒక విశేషముంది, చేస్తేనే గాని పాపాలు పట్టుకోవు. ఇక పుణ్యాలందామా 'చేస్తాను' అని అనుకుంటే చాలు ఫలితాన్ని ఇచ్చేస్తాయి" అంటుంది భాగవతం. అసుర భావపు ఆలోచనలతో ఆగితే సరి, కనీసం ప్రతికూల పరిస్థితులు, వ్యక్తులు తారసపడినపుడు ప్రతిచర్యకు పూనుకోకుండటం ఉత్తమం. మరోసారి మనమే ఒక పని చేసేటప్పుడు ఆ పని సమంజసమా! కాదా! అన్న మీమాంస కలుగుతుంది. అప్పుడు విదురుడు చెప్పిన నీతి ఏమంటే "ఇతరులు ఏ పని చేస్తే మనకు నచ్చదో, అదే పని మరల మనం ఇతరులకు చేయకుండా ఉండటం ధర్మాలన్నింటిలోనూ ఉత్తమమైన ధర్మం" చాలా చిన్నదిగా కనిపించే ఈ పెద్ద మార్పు సాధ్యమయ్యేనా! పోనీ గురువును ప్రేమిస్తే? గురువు గుర్తొస్తే! ఒక పనిని చేసేటప్పుడు నా ఈ పనిని గురువుగారు హర్షిస్తారా? అన్న ఆలోచన కలిగితే కనీసం ఒక త్రోవ దొరకవచ్చు. సంఘజీవనంలో ప్రతి రోజూ తారసపడే భిన్నమైన వ్యక్తులు, మనకు మనమే బంధించుకున్న భావాల చట్రాల నుండి బయటకురాక పడే ఇబ్బందులు, కోల్పోయే ఆనంద క్షణాలు వీటికి శ్రీరామకృష్ణులు చెప్పిన మూడు సూత్రాలేమిటో చూద్దామా!

**సంయమనాన్ని స్వాహా చేసే వ్యక్తులు – ముచ్చటైన మూడు సూత్రాలు :**

భిన్న దృక్పథాలు, విలువలు లేని వ్యక్తులు, సంఘర్షణకు అవకాశం ఉండే పరిస్థితులు ఎదురయినప్పుడు ముందుగా ఉండవలసిన లక్షణం 'ఓర్పు'. ఎంత 'ఓర్పు'తో ఉంటామో అంత ఆనందాన్ని పొందుతాము. రామకృష్ణ మఠశాఖల్లోని ఒక శాఖలో ఉండే సన్యాస శిష్యులొకరు నాటి వరిష్ఠ శిష్యులైన స్వామి వీరేశానందకు ఉత్తరం వ్రాస్తూ ఉండేవారు. తానున్న మఠశాఖలో ఇతరులతో పడుతున్న ఇబ్బందులు, ఫిర్యాదులు. ఆ రోజుల్లో ఉత్తరానికి ప్రత్యుత్తరం రావడానికి సమయం పట్టేది కదా! సాంత్వన వాక్యాలతో స్వామి ఆ సన్యాసికి ధైర్యం చెప్పేవారు. ఇక ఒకనాడు నేను తట్టుకోలేక పోతున్నానని ఉత్తరం వ్రాస్తే నెల రోజుల తర్వాత ప్రత్యుత్తరంగా "నిన్ను కూడా ఎదుటివారు అలానే భరిస్తున్నారు, కనుక ఓర్పుగా ఉండు" అని సమాధానం వచ్చింది. అవకాశం ఉన్నంత వరకు అట్టి 'సంయమనాన్ని' కోల్పోకుండా ఓర్పు వహించమంటారు, ఎవరైతే పరుషంగా మాట్లాడటము, హింసకు పాల్పడటము చేస్తారో అది వారికి స్వయం నష్టకారకమవుతుంది అంటారు శ్రీరామకృష్ణులు.



**వేద పురాణేతి సారం భాగవతం.** కలిపురుషుడినే కాలరాయగల పరీక్షిత్తుకు శృంగికి ప్రతిశాపం ఇవ్వలేని స్థితి ఉందా! కేవలం 'సంయమనం' కోల్పోయి చేసిన తన తప్పుకు పశ్చాత్తాపంతో మనవంటి వారికి నేర్పిన జీవితపాఠమే కదా! వారం రోజుల్లో చనిపోతానని తెలిసి జీవితాన్ని సద్వినియోగం చేసుకున్న పరీక్షిత్తు మన పూర్వీకుడే. అలాగే అష్టమ గర్భానికి ప్రాణం కోల్పోతావంటే పన్నెండు సంవత్సరాలు బ్రతికే అవకాశం ఉన్నా, ప్రతిరోజూ చస్తూ, పుట్టే ప్రతీ బిడ్డను కాలరాస్తూ సంయమనానికి తిలోదకాలిచ్చిన కంసుడూ మన పూర్వీకుడే. కేవలం 3200 వారాల అర్థవంతమైన జీవిత గమనమనే ఈ మానవ జీవన విడిదిని ఎంత మాత్రం ఆనందపర్వం చేసుకుంటామన్నది మనం నిర్ణయించుకోవాల్సిన విషయమే. మా గురువుగారికి చాలా ఇష్టమైన పాఠ్యాంశం చరిత్ర. ఎందుకంటే చరిత్ర చెప్పే సత్యం గురించి మా గురుదేవులు భాగవత పద్యాల్లో కలికితురాయి వంటి "కారే రాజుల్, రాజ్యముల్ గల్గవే! వారేరీ..." అనే పద్యాన్ని ఉదహరిస్తూ మానవ జీవిత అశాశ్వతతత్వాన్ని గుర్తించమని గుర్తు చేస్తూండేవారు.

అడుగంటి పోతున్న మానవతా విలువలు, ధనము, లోలత్వముల ఆశల వెల్లువలో మరచిపోతున్న మానవ బంధాలు, సాంఘిక, సామాజిక మాధ్యమాల పెనుఉప్పెనలో, సమాంతర సునామీలో, దిక్కులేక గుర్తింపు కోసం దేబిరిస్తున్న ఈ 'కృత్రిమ'వేదనాయుగంలో, క్షమించాలి, మేధో యుగమనుకుంటా! ఇలాంటి యుగంలో మనిషి 'సంయమనం' కోల్పోవడానికి కోటి అవకాశాలు! తప్పకుండా ఒప్పుకుందాం. కానీ మన 'ఆనందాన్ని' దొంగిలించే అవకాశం వేరే వారికి ఎందుకు ఇవ్వాలి. పోగొట్టుకుంటే మళ్లీ సంపాదించుకునే అవకాశం ఉండే ధనానికే మనం లాకర్లు, డిజిటల్ పాస్‌వర్డ్‌లు, యాంటీవైరస్‌లు ఎన్నో భద్రతా సూత్రాలను పాటిస్తుంటే తిరిగి సంపాదించుకోలేని సమయాన్ని మననుండి దొంగిలించే 'సంయమనం కోల్పోవడమనే' వ్యాధికి మందు వేయాల్సిందే కదా!

**పరిస్థితుల ప్రతికూలతలు.. వ్యక్తులు :**

విలువలతో, విశ్వాసాలతో, నిబద్ధతతో జీవించాలనుకునే వ్యక్తులు కుటుంబాలు, ఆస్తికులు, సద్గురు ప్రేమికులు కాలక్రమంలో సత్సంగ, సద్గ్రంథ, స్మరణాదులతో తమను తాము రూపుదిద్దుకుంటూ ఉంటారు. 'ప్రేమకు' ప్రతిరూపంగా మలచుకుంటూ ఉంటారు. దైవీ, అసురభావాలు రెండు కలగలసిన కలియుగపు మానవుడు ఒక్కసారి ఏ భావపు తీవ్రత ఎంతగా ఉంటుందో అటుగా





ఆమె ఎంతో సహృదయంతో, తప్పకుండా అంటూ కవర్ నా చేతికి అందించారు. అద్భుతం, ఆశ్చర్యం! కవర్‌లో ఒక చక్కటి బాబా మరియు ఒక గురువుగారి ఫోటో. ఆ పండు వెన్నెలలో, సద్గురుసామ్రాట్ షిర్డిసాయినాథుడు దర్శనమివ్వగా, ఆయనతో పాటు మన ప్రియతమ గురుదేవులు, శరశ్చంద్రుడు తెల్లటి వస్త్రాలతో మిలమిలా మెరుస్తూ వుంటే నా ఆనందభాష్పాలకు అంతు లేదు. నా మనసులో ఉన్న కోరికను మన్నించి, బాబా మరియు గురుదేవులు, శ్రీనివాసరావుగారి ద్వారా నా కోరికను తీర్చారు. ఈ అనుభవంలో ముఖ్య పాత్ర వహించిన వైజాగ్ గురుబంధువులకు అభినందనలను తెలుపుతూ, ఇలా ఎల్లవేళలా, మన ఆలోచనలను గ్రహించి, వాటికి పరిష్కారాలను అందిస్తున్న బాబా మరియు గురుదేవులకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, వారి ఆశీస్సులు ఎల్లవేళలా మనందరి మీద ఉండాలని కోరుకొంటున్నాను.

**రెండవ అనుభవం :** విగ్రహ ప్రతిష్ఠ రోజు బాబాగారు ఏదైనా రూపంలో మందిర ప్రాంగణంలోకి రావాలని ఒక చిరు కోరిక. మధ్యాహ్నం రెండుగంటల సమయంలో సాయినామం జరుగుతున్న సమయంలో ఒక కుక్క ఎక్కడ నుండి వచ్చిందో తెలియదు. పల్లెలో కుక్క కనబడగానే దానిని బయటకు తోలుతూ వుంటారు. కాని ఇక్కడ ఏమి జరిగింది అంటే, ఈ కుక్క మెయిన్ గేట్ దాటి, మెట్లు ఎక్కి, స్త్రీల వైపు నుంచి క్యూ ద్వారా దాదాపు బాబా గారి విగ్రహం దగ్గరకు చేరుకుంది. ఎవరూ దానిని ఏమి అనడం లేదు కదా అది కూడా ఎవ్వరి మీద అరవడంగాని చేయలేదు. నేను వెళ్ళి, బయటకు తీసుకు వెళ్దామని ప్రయత్నం చేసిన కొద్ది నిమిషాల వరకు వుండి అక్కడ నుండి నిష్క్రమించింది. ఇంత మంది గురుబంధువుల ప్రేమ మధ్య, దానిని చూస్తూ వుంటే ఒక్కసారి షిర్డి నుండి సాయియానా మరియు సాయిబాబా మందిరం గుర్తుకు వచ్చాయి. బాబా ఈ రూపంలో వచ్చారని నా ఈ చిన్న అనుభవం. **– సాయిసీకర్**

## బాబాకు మనమిచ్చే నిజమైన దక్షిణ...

**భక్తుడు :** గురువుగారూ, ఏదైనా ఒక పని చేసేటప్పుడు మనం ఫోకస్డ్‌గా ఉండాలంటే, మనసు మొత్తం అదే పని మీద పెట్టాలంటే చాలా సందర్భాల్లో సాధ్యపడటం లేదు. దాన్ని ఎలా చేయగలగాలి, సార్?

**గురువుగారు :** అందుకే ఈ ప్రయత్నాలంతా, ఇవన్నీ చేసుకునేది కూడా అందుకే. మనం డైరెక్ట్‌గా పెట్టలేము కనుక దానికి దోహదం చేసేటువంటి పనుల ద్వారా మనం దాని మీద పెట్టడానికోసం



ప్రయత్నం చేస్తున్నాం. పోయేకొద్దీ పోయేకొద్దీ ఫోకస్ పెరుగుతూ పోతుంది. అది ఎట్లా పోతుంది. ఎలా తెస్తారు అనేటువంటిది బాబాకు వదిలిపెట్టండి. అప్పటిదాకా మనం చేసుకుంటూ పోవడమే, అంతే!

**భక్తుడు :** ఆలోచనా విధానంలో కూడా కొన్ని అంత క్లీన్‌గా ఉండవు గురువుగారూ, చాలా చండాలంగా ఉంటాయి ఆలోచనలు. అప్పుడు సర్లే బాబా చూసుకుంటారు అనిపిస్తుంది. మళ్ళీ వేరే పని ఏదో ఒకటి స్టార్ట్ చేస్తాము. ఆ చేసేటప్పుడు మళ్ళీ అలాంటి ఆలోచనలు వస్తూ ఉంటాయి. మనం ఎంత మర్చిపోయినా అప్పుడప్పుడు గుర్తొస్తూ ఉంటుందది. దానికి మనం ఏమైనా చేయగలమా?

**గురువుగారు :** దాని గురించి ఎక్కువ ఆలోచించొద్దు. చేసిన తప్పులు గురించి ఆలోచించుకుంటూ ఉండటం కాదు. ఏం చేయాలో దాని గురించి ఆలోచించండి చాలు. తప్పులు, రైట్లు, మంచిది, వీటి గురించి ఆలోచించకండి. తప్పూ, రైటూ కాదు. మన టార్గెట్‌కి మనం ఎంత దూరంలో పోతున్నాము? మనకు బాబా పట్ల ఉండేటువంటి మన ప్రేమను మనమెట్లా వ్యక్తం చేసుకుంటున్నాము? ఎన్ని రకాలుగా వ్యక్తం చేసుకుంటూ పోతున్నాము? వీటి మీదనే ఫోకస్ చెయ్యండి. ఈ తప్పులూ, ఒప్పులూ, వీటినెట్లా సరిదిద్దుకోవాలి అని వీటి గురించి ఆలోచనే వద్దు. అది బాబా పథం కాదు. నేను గిల్ట్, తప్పు, నేను పాపిని, నేను పాతకుండను... మనది కాదది. ఆ లెవెల్‌లో అసలు ఆలోచించనే వద్దు. అక్కడ తప్పేంటి, రైటేంటి? మనందరం బాబా పిల్లలం. చేస్తే పిల్లలు కాక ఇంకెవరు చేస్తారు తప్పు? చేస్తాం, ఏమైందట అయితే? అదీ మనకుండాల్సిన యాటిట్యూడ్. అంతే తప్పితే మనకు పర్ఫెక్షన్, ఒక గోల్, ఆ గోల్‌కు 'బాబా'... అబ్బో, అవన్నీ చాలా పెద్ద పెద్ద విషయాలు. మనకొద్దు అవన్నీ. చక్కగా బాబా పిల్లల క్రింద ఆడుతూ, పాడుతూ లైఫ్‌ని హ్యాపీగా, ఆనందంగా ఎంజాయ్ చేయండి. రైటేంటనంటే, ఏమన్నా ఏం చేయాలి? సాధనంటే ఏమిటి, సత్సంగమంటే ఏంటి, ధ్యానమంటే ఏంటి? మనం ఏం చేయాలి? అనంటే... ఒక్కటే, మనకుండేటువంటి, బాబా మీద ఉండేటువంటి ప్రేమను ఏ రకంగా వ్యక్తం చేయగలమో ఆ రకంగా వ్యక్తం చేయండి. మనం చేసే సోకాల్డ్ సాధన ఏంటనంటే, The expression of our love of Baba! ఎక్స్‌ప్రెస్ చేసేకొద్దీ లవ్ పెరుగుతుంది. లవ్ పెరిగేకొద్దీ ఎక్స్‌ప్రెషన్ పెరుగుతుంది. ఎంతవరకు పోతుందనంటే ఇక మనమంటూ లేకుండా పోవాలి. అదే లవ్‌లో ఉండేటువంటి ప్రధానమైన లక్ష్యం. లవ్‌లో ఎప్పుడూ తనని తాను మర్చిపోవాలనిపిస్తుంది, merge అయిపోతుంది. దానికి దోహదం చేసే పనులు చేయడం. ఈ





**వెళ్ళిపో, అంతేగానీ వారితో మాట్లాడవద్దు, మీరు ఎవరితోనైనా తగవు పెట్టుకుంటే నాకు అసహ్యము, బాధ కలుగుతుంది"** అని పలికారు. నిజానికి ఈ సంయమనం కోల్పోయిన క్రమంలో మనకు కలిగే నష్టం మానసికంగా మాత్రమేకాక శారీరకంగానూ ఎంతో ఇబ్బంది. వైద్యశాస్త్రం సంయమనాన్ని కోల్పోవడం వల్ల కలిగే శారీరక దుష్పరిణామాలను ఎంతో స్పష్టంగా తెలియచెపుతోంది.

**చారిత్రక సత్యాలు – మనకు నేర్పే పాఠాలు :**

భారతజాతిని ఏలిన మహాపురుషుడు, చక్రవర్తి, మార్గదర్శి పరీక్షిత్తు మహారాజు. అభిమన్య పుత్రునికి పుట్టుక నుండే గడ్డు సమయం. తల్లి కడుపునున్న బిడ్డపై బ్రహ్మాస్త్ర ప్రయోగం చేసాడు ద్రోణపుత్రుడు అశ్వత్థామ. కారణమేదైనా అంతటి అస్త్రఘాతానికి గురైన శిశువును కాపాడడానికి భగవాన్ శ్రీకృష్ణుడు తన సుదర్శన చక్రాన్ని అడ్డు వేసి రక్షించాడు. తల్లి కడుపున ఉండగా దర్శించిన ఆ దైవరూపాన్ని జగత్తులోనూ చూడాలని పరిపరి విధముల చూడ యత్నించిన పరీక్షిత్తు ఎంతో గొప్పగా రాజ్యపాలనం చేస్తూ ఖ్యాతినందుకున్నాడు. అంతటి సత్పురుషుడే ఒకనాడు వేటకు వెళ్ళి దప్పిక తాళలేక ఋష్యాశ్రమంలో ప్రవేశించి శమీక మహర్షి తన రాకను పట్టించుకుని, దాహం తీర్చలేదన్న కోపంతో చచ్చిన పామును ఆ మహర్షి మెడలో వేసి చేయరాని తప్పు చేసి వెళ్ళిపోయాడు.

ఇది తెలుసుకున్న శమీక పుత్రుడు శృంగి, పరీక్షిత్తును, వారం రోజుల్లో పాముకాటుకు గురయ్యి మరణించమని శపిస్తాడు. 'సంయమనం' కోల్పోయిన పరీక్షిన్మహారాజు తప్పు ఒకవైపు, ముని కుమారుడై, సాధనా శ్రేష్ఠుడై ఉండీ, 'సంయమనం' కోల్పోయి శపించిన 'శృంగి' శాపం మరోవైపు, శమీక మహర్షి ఎంతగానో బాధ పడతాడు, కుమారుడిని ఎంతగానో మందలిస్తాడు. పరీక్షిన్మహారాజు ప్రతిశాపం ఇవ్వగల స్థాయిలో ఉండి 'సత్యానికి' కట్టుబడతాడు. ఎంతమందికి ఇలాంటి అవకాశం లభిస్తుంది, నాకు లభించింది, నా మరణాన్ని కూడా సద్వినియోగం చేసుకుంటాను. ఏ మరణమైతే మరల జన్మకు తావు ఇవ్వదో అలాంటి మరణానికి నాకు దారి చూపమని మహర్షులను వేడుకుంటానంటూ నిశ్చయించుకుంటాడు. అంతటి 'సంయమనం' సమస్త సృష్టిని ఒక సానుకూల స్థితి వైపుగా పయనింపచేసింది. ఆవుపాలు పితికేంత సమయం కూడా ఒక స్థలానికి కట్టుబడని శుకబ్రహ్మచే పరీక్షిన్మహారాజుకు 'భాగవతం' చెప్పేలా చేసింది. **ఒక్కమనిషి సంయమనానికి ఈ జాతికి లభించిన వరం, భగవంతుని ప్రతి మనిషికి, ఈనాటికీ, ఏనాటికీ గుర్తు చేసే స్వరం,**



# సంయమనం

## మనిషి నుండి మనీషి వైపు పయనం

సృష్టి గమనంలో ఎన్నో కోట్ల జీవరాసులు, అతి తక్కువ కాలంలోనే గతించేవి కొన్ని అయితే వంద(ల) సంవత్సరాలు జీవించేవి కొన్ని, కానీ 'బుద్ధి'ని నియంత్రించి, మంచి చెడులను ఎంచి, తనతో పాటు సాటి వారికి కూడా మంచిని చేయగల, ఆనందాన్ని పంచగల అవకాశం కేవలం మనిషికి మాత్రమే ఉంది. చిన్న చిన్న కోర్కెలను సాధించడం నుండి దుస్తర కార్యాలను సాధించుకునే వరకు ఆ సాధనాక్రమంలో ఎదురయ్యే ప్రతీ అవరోధాన్ని గుర్తిస్తాడు, అధిగమించ యత్నిస్తాడు, లక్ష్యం పట్ల శుద్ధి, నిబద్ధత కలిగి ఉంటే. మనసుకున్న ప్రజ్ఞ ఏమిటంటే తను ఆశించినది సాధించుకోవడానికి మనిషిని సమాయత్తం చేయనూగలదు, వద్దనుకున్నప్పుడు ఆ విషయాన్ని వదిలివేయనూ గలదు. మనసు కవి చెప్పినట్లు "చింతలచెలి నీవు... చీకటి గుహ నీవు" అన్నట్లు మలచుకోవచ్చు. అదే అంతరంగాన్ని 'సంయమనం-మనోనిగ్రహం' అనే సాధనా సంపత్తినిచ్చి "అవరోధాల దీవుల్లో ఆనందనిధి" ఉన్నదని తెలియచెప్పి తనదే అయిన ఆనంద సామ్రాజ్యాన్ని తాను సృష్టించుకుంటూ తోటి వారినందరిని కూడా ఆ రాజ్యంలో పౌరులను చేయవచ్చు. మనిషి ఆనందానికి కారణం 'తనే' అని అర్థమవుతుంది. కానీ ఏది శాశ్వతమైన, కనీసం ఎక్కువ సమయం ఆనందాన్ని అందించగల తావో ఎవరికి వారే గమనించుకోవాలి. సృష్టి వైశిష్ట్యం ఏమిటంటే 'మానవ జన్మ్యక్రమం', ఇన్ని జీవరాశులున్నా, ఎవరిది వారిదే అయిన, భిన్నమైన స్థితి. పరిణామ క్రమంలో మానవజాతి చాలా పురోగతిని సాధించిన స్థాయిలో ఉన్న ఈ సమయంలో మనిషి 'సంయమనం' పాటించడానికి పడే పాట్లు అగచాట్లకు గురి చేస్తున్నాయనడంలో సందేహం లేదు. మనిషి తన భావాలకు విరుద్ధంగా జరిగే సంఘటనలలో, తనను తాను ఊహించుకున్న తీరు నుండి ఇతరులు తనతో భిన్నంగా ప్రవర్తించే సమయంలో, తనకు తానే నిర్మించుకున్న భావాల అద్దాల మేడపై పడే రాళ్ళను ఎదుర్కోవటంలో విఫలమయినప్పుడు తన సహజస్థితిని కోల్పోతున్నాడు, దుందుడుకుగా, దురుసుగా ప్రవర్తిస్తున్నాడు, చివరకు తన 'ఆనంద'మనే స్వస్థితిని కోల్పోతున్నాడు. శ్రీసాయి చరిత్రలో పురందరే అనే కూర్చు భక్తుడు అందరకు సుపరిచితమే. త్వరగా సంయమనం కోల్పోయి కోపం వచ్చే పురందరేతో బాబా అన్నారు. **"నిన్నెవరైనా దూషించినా, దండించినా వారితో గొడవకు దిగవద్దు. నీవు సహించలేకుంటే ఒకటి రెండు మాటలతో సమాధానం ఇవ్వు లేదా ఆ చోటు వీడి**





లోపల ధర్మాధర్మాలు, గిల్ట్... వీటి గురించేమీ ఆలోచనలే వద్దు. ఏ సాధనలు చెయ్యాలి, ధ్యానం ఎట్లా చెయ్యాలి, కూర్చొని చెయ్యాలా, నిలబడి చెయ్యాలా, జపమాల ఇటు త్రిప్పాలా, అటు త్రిప్పాలా? ఆ జపమాలకి ఎన్ని రకాలవి ఉండాలి? అవేమీ లేదు. బాబా స్మరణ చేసినా, బాబాపట్ల మనకుండేటువంటి ప్రేమను వ్యక్తం చేసేటువంటి రూపం మాత్రమే!

**భక్తుడు :** ఎంజాయ్ చేస్తూ ఉండాలంటే, ఎంజాయ్‌మెంట్ అనగానే ఏ సినిమా చూస్తేనో, లేకపోతే ప్లేసెస్ తిరిగితేనో అనేటువంటి... అంటే అక్కడ ఏ గోల్ లేకుండా...

**గురువుగారు :** వెళ్ళండి, తప్పేంటి? సినిమాకు పోవాలనిపించింది బలంగా మనకు. తప్పేమీ లేదు. వెళ్ళేసిరండి. సినిమా చూడటం పాపమేం కాదు. నయాగరా ఫాల్స్‌కి పోవడం అంతకంటే మహాపాతకమూ కాదు. ఏమైందట పోతే? పొండి. అంత పెద్ద నయాగరా ఫాల్స్ చూస్తుంటే మనకేమనిపించాలనంటే, ఏంట్రా, ఫాల్‌ని చూడటానికా మనం పోయేది? మనం పైకి కదా పోవాలి? ఎక్కడైనా సరే ఇట్లా పైకెళ్ళేటువంటి నీళ్ళు ఉంటే చూస్తే బాగుండునే అనిపించాలి మనకు. పైనుండి నీళ్ళు పడటం ఏముంది పెద్ద విశేషమక్కడ? Fall... We are going to watch it fall! అది అనిపించిందంటే, మంచిదే అది మనకు. నయాగరా ఫాల్ మనకది చెప్పిందంటే అది మనకు గురువవుతుంది. ఏం చేసినా సరే, నామం చేసినా, బాబా దగ్గరకు పోయినా, ఎక్కడికి పోయినా ప్రతి దాంట్లో నుంచి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. అన్నీ మనకు బాబాపట్ల మనకుండే లవ్‌కి ఎక్స్‌ప్రెషన్స్. ఇంతకుమించి ఇక వేరే దాని గురించి ఏమీ ఆలోచించొద్దు.

**భక్తుడు :** గురువుగారూ! మామూలుగా బిజినెస్ చేయడం అనేది, దాని యొక్క ఉపయోగం ఏమిటి?

**గురువుగారు :** బిజినెస్ ఎందుకు చేస్తావు? డబ్బులు కోసం చేస్తావు. డబ్బులు ఎందుకు అనంటే చక్కగా ఎంజాయ్ చేసేదానికి, సెక్యూరిటీ కోసం. అంతే!

**భక్తుడు :** అంటే మామూలుగా మాట్లాడుతూ ఉంటే, ఇప్పుడు ఉద్యోగం చేస్తూనే బిజినెస్ చేద్దామంటారు. ఎందుకు అంటే, అది పదిమందికి ఉద్యోగంకూడా కల్పిస్తుంది కదా!

**గురువుగారు :** అది by product. పదిమందికి ఉద్యోగం ఇవ్వడానికి... అది ఆత్మవంచన అవుతుంది. దానికోసంగా చెయ్యాల్సిన అవసరమేమీ లేదు. చేసేటువంటి పని దానికి కూడా ఉపయోగపడుతుంది కనుక చేస్తాం. మనం వ్యాపారం చేసేది మాత్రం డబ్బులు సంపాదించడానికే. మనం డబ్బులు సంపాదించుకుంటూ పదిమందికి కూడా ఉపయోగపెట్టేదానికోసం ప్రయత్నం చేస్తాము. అంతే



తప్పితే మీరెందుకు వ్యాపారం మొదలు పెట్టారంటే, ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేయడానికి అని చెప్పకండి. తప్పది. ఆత్మవంచనది. దీంట్లో తప్పేమీ లేదు. ఉన్నదాంతోనే తృప్తిపడతాం అనే మాటకొచ్చే పనైతే మీరు అమెరికాకు పోవాల్సిన అవసరంలేదు. అక్కడ కూర్చొని ఆ మాట చెప్పకూడదు. వినేదానికి కూడా బాగుండదది. మీరంత దూరం పోయిందే ఎందుకు? ఎక్కువ డబ్బు సంపాదించుకోవడానికి కదా? మరి అయినప్పుడు అక్కడికి పోయిన తర్వాత, ఎక్కువ అనేది ఎంతకి ఎక్కువ? ఇప్పుడు 80 వస్తూ ఉంది. 120 అయితే తక్కువా? ఆఁ, ఎందుకండీ మనకుండే దాంతో తృప్తిపడిపోతే పోతుంది కదా, ఆశకి అంతేమిటి అనంటే... ఇక్కడే ఉండండి, అక్కడికి ఎందుకు పోవడమైతే? కాబట్టి 80కి తెగబడినవాళ్ళకి 120 అయితే ఏం తప్పంట? కాబట్టి అదేమీ తప్పుకాదు. మనసులో ఉండేటువంటిదాన్ని, ఒక టార్గెట్‌ని సాధించాలి మనం, హ్యాపీగా ఉండాలి, నేనుంటే పదిమందికి సహాయం చెయ్యొచ్చు, సెక్యూరిటీ ఉండాలి... తప్పేంలేదు. నేను చెప్పేదేమిటంటే, ఆ వచ్చినటువంటి సెక్యూరిటీని... అది సేవింగ్‌లాంటిది. నిజమైన సేవింగ్ ఏంటనంటే మీకు బ్యాంకులో ఉండే సేవింగ్ కాదు. వీటన్నింటివల్ల వచ్చినటువంటి నిశ్చింత, ఆ సంతోషం ఇది నిజమైన సేవింగ్. ఈ సేవింగ్‌ని బాబాకు ఉపయోగపెట్టండి. నెలకు వంద డాలర్లా, వెయ్యి డాలర్లా బాబాకివ్వడం? అది కాదు కావల్సింది బాబాకు. దీనివల్ల వచ్చిన నిజమైనటువంటి net profit ఏంటనంటే, సేవింగ్ ఏంటనంటే మనలో ఉండే నిశ్చింత, ఆనందం, మన టైమ్. అదీ నిజమైన, బాబాకు మనమిచ్చే 'దక్షిణ'. అది మనం ఒక్క పాలు ఇచ్చినా అది పదివేల డాలర్ల ఎత్తు. ఆస్తి అన్నారు, మీరడిగారు, బాబా ఇచ్చారు. బాబా అడిగింది కూడా ఒకటుంది, రెండు పైసల దక్షిణ. అది ఆయనికిచ్చేయండి. అదీ 'నిశ్చింత'. **– శ్రీబాబూజీ**

## అసంతృప్తి నుండి అసలు తృప్తికి

చి॥సౌ॥...............లకు

ఆశీస్సులతో కృష్ణస్వామి వ్రాయునది. ఒక పనిలో పాల్గొంటున్న నలుగురూ ఒకే దీక్షతో పనిచేస్తారని మనం చెప్పలేం. వాళ్ళ వాళ్ళ సంస్కారాలనిబట్టి ఆ పనిపైన వాళ్ళు చూపే శ్రద్ధా, దీక్షా వ్యక్తమౌతూ ఉంటాయి. ఒకరు ఆ పనినే జీవిత పరమావధిగా స్వీకరించవచ్చు. మరొకరు ఆ పనిని తమకు కొంత కాలక్షేపంగా భావించవచ్చు. ఈ పనిని ఇలానే చూడాలి అని మనం చెప్పినా, అందుకు సిద్ధంగా లేనివారికీ ఆ మాటలు ఇబ్బందిగా ఉంటాయి. క్రమంగా మన పనిని మనం దీక్షగా





చేస్తూ పోతూ ఉంటే రెండు విధాలైన పరిణామాలు జరగడానికి వీలవుతుంది.

1. మనతో పనిచేస్తున్న వాళ్ళు మన పనిచేత ప్రభావితమై క్రమంగా మేల్కొని మనకు తగిన వారుగా రూపొందడమైనా జరుగుతుంది.

2. లేదా మనకు తగిన వ్యక్తులు చిత్రంగా మన దగ్గరకు ఆకర్షింపబడి మనపనిలో పాలుపంచుకోవడం, పనికి సిద్ధంగా లేని వ్యక్తులు చిత్రమైన కారణాలవల్ల ఏ ఘర్షణా లేకుండా తమకు తాముగా దూరంగా వెళ్ళి పోవడమైనా జరుగుతుంది. ఈ రెండు విధానాలూ ప్రకృతి మన యెడల చక్కగా అమలు పర్చాలి అంటే మనం మన పనిని ప్రశాంతంగా పరమగురువులకు సమర్పణగా చేసుకుంటూ ముందుకు సాగడమే కర్తవ్యం. ఇప్పుడు మీరు చేస్తున్నదదే. మీరు వెళుతున్న మార్గం సరియైనది. మీ మనస్సులు క్రమంగా సమంగా పని చేయగలవు. మీరు చేస్తున్న నిరంతర గురుస్మరణ కార్యక్రమాలకు చక్కని రూపుదిద్దగలదు. ప్రస్తుతం మనజాతిలో కొన్ని చిత్రమైన బలహీనతలు ఉన్నాయి. ఒళ్ళు వంచి పనిచేసేవాళ్ళు పిచ్చివాళ్ళనీ, ఒళ్ళు అలవకుండా పని గడుపుకుపోయే వాళ్ళు తెలివైన వాళ్ళనీ, లోకసామాన్యమైన అభిప్రాయం. పనిచేసే వాళ్ళ సంఖ్య తక్కువ. పనిచేస్తున్నట్లు అభినయించే వాళ్ళ సంఖ్య ఎక్కువ మనదేశంలో. ఈ ఎక్కువమంది ఆ తక్కువమందిని హేళనగా చూస్తున్నారిప్పుడు, తమ చేతగానితనాన్ని నిష్ప్రయోజకత్వాన్ని హేళనగా మార్చుకొంటూ ఆత్మవంచన చేసుకుంటున్నారు.

క్రమంగా మార్పు వస్తోంది. పని చేసేవాళ్ళ సంఖ్య క్రమంగా పెరగడం ప్రారంభమయింది. మరో దశాబ్దం మనం శ్రమిస్తే వాతావరణం చాలా వరకు సర్దుకోవచ్చు. రాబోయే నవయుగానికి తెల్లవారుఝాము వంటిది, ప్రస్తుతం మనమున్న కాలం. ఎందరో పడుకొని ఉండగా కొందరే ఆ అందరి పని కూడా చేస్తున్న కాలమిది. ఇప్పుడు పనిచేస్తున్న వారిని వైతాళికులు అంటారు. ఈ సన్నివేశాన్ని మనం రెండు విధాలుగా చూడవచ్చు.

1. అందరూ నిద్రపోతూ ఉండగా మనం మేల్కొన్నామే అని.

2. నిద్రపోతున్న అందరినీ మేల్కొల్పడానికే మనం మేల్కొని ఉన్నామని. మొదటి విధంగా చూసిన వారికి అసంతృప్తి కలుగుతుంది. రెండవ విధంగా చూసిన వారికి అసలు తృప్తి దొరుకుతుంది. బాధ్యతల యెడల నిద్రపోతున్న వారిని బాధ్యతల ఎడల కనువిప్పు కలిగిన వారు మేల్కొల్పవలసిన సమయమిది. .......ఆశీస్సులతో....... **– "స్వామిలేఖలు – శాంతిరేఖలు" నుండి**